## ఫిర్యాదులను అత్యధిక ప్రాధాన్యతతో పరిష్కరించాలి

కడప క్రైం, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:



ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేధిక కార్యక్రమంలో స్వీకరించే ఫిర్యాదులు పునరావృతం కాకుండా ఆయా ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో విచారణ జరిపి శాశ్వత పరిష్కారం చూపాలని పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ ఈజీ అశోక్‌కుమార్ ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలోని పెన్నార్ పోలీసు కాన్ఫరెన్స్ హాలులో జిల్లా ఎస్పీ ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం (పీజీఆర్ఎస్) నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లా నలు మూలల నుంచి వచ్చిన 121 మంది ఫిర్యాదుదారులతో జిల్లా ఎస్పీ ముఖాముఖి మాట్లాడి వారి ఫిర్యాదుల గురించి వివరంగా అడిగి తెలుసుకొని ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, సత్వరం పరిష్కరిస్తామమని భరోసా కల్పించారు. ఆయా ఫిర్యాదుల గురించి సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులతో మాట్లాడి త్వరితగతిన చట్ట ప్రకారం విచారణ జరిపి బాధితులకు న్యాయం అందించేలా చూడాలన్నారు. ఫిర్యాదులన్నింటిపై తీసుకున్న పరిష్కార చర్యలు, పూర్తి వివరాలను నివేదిక రూపంలో జిల్లా పోలీసు కార్యాలయానికి అందజేయాలని అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళా పీఎస్ డీఎస్పీ ఇ.బాలస్వామిరెడ్డి, డీటీసీ డీఎస్పీ అబ్దుల్ కరీం పాల్గొన్నారు.


# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

మంగళవారం 09 సెప్టెంబర్ 2025


## అల్లాడుపల్లె దేవస్థాన చైర్మన్‌గా పెరుగు వీరనారాయణ యాదవ్

చాపాడు. సెప్టెంబర్ 8,(ప్రభాత వార్త) :



శైవ క్షేత్రంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన అల్లాడుపల్లెశ్రీ వీరభద్రస్వామి దేవస్థానంప్రసిద్ధి చెందినది. దేవస్థాన చైర్మన్ అల్లాడుపల్లె గ్రామానికి చెందిన పెరుగు వీరనారాయణ యాదవ్ నియామక ఉత్తర్వులు సోమవారం విడుదలయ్యాయి. అల్లాడుపల్లె గ్రామానికి చెందిన వీరనారాయణ యాదవ్ డిప్లమా పూర్తి చేసి బిట్స్ పిలానిలో బ్యాచిలర్ డిగ్రీ పూర్తి చేసుకొని భారత్ డైనమిక్ లిమిటెడ్ సంస్థలో సేవలందించారు. 2022వ సంవత్సరంలో పదవి విరమణ అనంతరం ట్రేడ్ యూనియన్ లో పలు పదవులను ఉపాధ్యక్షుడిగా, ఓబీసీ జనరల్ సెక్రటరీగా, పదవులను చేపట్టారు. అనంతరం పలు సేవా కార్యక్రమాలు సామాజిక సేవతోపాటు, బడి, గుడి అంశాలతోపాటు, చంద్రన్న పెళ్లి కానుక, ఉచిత కుట్టు మిషన్లతోపాటు సామాజిక స్పృహతో సహాయ కార్యక్రమాలు చేపట్టారు. అందజేశారు. గత ఏడాది ఉత్సవ కమిటీ సభ్యులుగా, అల్లాడుపల్లి శ్రీ వీరభద్ర స్వామి అన్నదాన సత్రం యందు ప్రతి సోమవారం జరిగే నిత్య అన్న ప్రసాద వితరణకు దాతల సహకారంతో అగ్రస్థానంలో నడిపించారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో చైర్మన్ నియామకాన్ని పలువురు స్వాగతించడంతోపాటు, మున్ముందు దేవస్థానం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

### నిపుణుల కమిటీ సిఫార్సులు

# అమలు చేసే దెప్పుడు?

**ప్రభుత్వం మరలా అనుమతిస్తేనే ప్రాజెక్టు పనులు**

**అధికారులకు స్పష్టం చేసిన కాంట్రాక్టర్**

**ప్రభుత్వానికి నివేదిక పంపిన జలవనరుల శాఖ**

**అన్నమయ్య ప్రాజెక్టు చేసే బాధ్యత మాదే: సీఎం**

ఉమ్మడి కడప జిల్లాలో అన్నమయ్య ప్రాజెక్టు పునర్ నిర్మాణం విషయంలో నిపుణుల కమిటీ సిఫార్సులు అమలు చేసేది ఎప్పుడు?రాష్ట్ర ప్రభుత్వం అన్నమయ్య ప్రాజెక్టు పునర్ నిర్మాణం చేపట్టేందుకు నియమించిన నిపుణుల కమిటీ సిఫార్సులను అమలు చేయాలంటే పనులు ఎవరు చేపట్టాలి? వైసిపి హయాంలో పనులు చేపట్టిన కాంట్రాక్టర్ కూటమి ప్రభుత్వం మరలా అనుమతి ఇస్తేనే చేపడతామని అధికారులకు స్పష్టం చేశారు. అందుకు కారణం రాష్ట్రవ్యాప్తంగా వైసీపీ హాయంలో చేపట్టిన ప్రాజెక్టుల పనులలో 25 శాతం పనులు కూడా పూర్తి కాకుంటే సంబంధిత ప్రాజెక్టు పనులను నిలిపివేయాలని రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేసింది. ఈ నేపథ్యంలో నిపుణుల కమిటీ సిఫార్సులను అమలు చేసేందుకు ప్రభుత్వ అనుమతి కోరుతూ ప్రాజెక్టు అధికారులు నివేదిక పంపారు.



ఎడారిలా మారిన అన్నమయ్య ప్రాజెక్టు

రాజంపేట సెప్టెంబర్ 8 ప్రభాతవార్త

ఉమ్మడి కడప జిల్లా రాజంపేట మండలంలో చేయ్యేరు నదిపై నిర్మించిన అన్నమయ్య ప్రాజెక్టు ఎర్త్ డ్యామ్ వరదల్లో 2021 నవంబర్ 19న కొట్టుకుపోయింది. ఈ ప్రాజెక్ట్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం నిపుణుల కమిటీని నియమించింది. నిపుణుల కమిటీ జూలై నెల 13న ప్రాజెక్టును పరిశీలించింది. పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ చైర్మన్, కేంద్ర జల సంఘం చీఫ్ ఇంజనీర్ రమేష్ కుమార్ నేతృత్వంలో కమిటీ ప్రాజెక్టును క్షుణ్ణంగా పరిశీలించింది. ఆయనతోపాటు జియో లాజికల్ సర్వే ఆఫ్ ఇండియా(జి ఎస్ ఐ)మాజీ డైరెక్టర్ రాజు,సిఇ సిడిఓ విజయ భాస్కర్, హైడ్రాలజీ గేట్ల నిపుణుడు సత్యనారాయణ, కడప ఇంచార్జ్ చీఫ్ ఇంజనీర్ శ్రీరామచంద్ర మూర్తి(గత నెల 30న పదవి విరమణ చేశారు) ఉన్నారు. ప్రాజెక్టుకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని వారి వెంట తీసుకువెళ్లారు. స్వయంగా డిజైన్లను పరిశీలించారు. ఇప్పటికే ప్రభుత్వ పరిశీలనలో ఉన్న డిజైన్లను పరిశీలించారు. అన్నిటినీ పరిశీలించిన తర్వాత ప్రాజెక్టుకు వస్తున్న వరద నీటి ఉధృతిని తట్టుకునేలా డ్యామ్ ను నిర్మించాలని, గతంలో జరిగిన సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని పలు అంశాలను పరిగణలోకి తీసుకొని అన్నమయ్య ప్రాజెక్టు పునర్ నిర్మాణం గాలి మరియు భూకంపం వచ్చినా తట్టుకునే స్థాయిలో నిర్మాణం పనులు చేపట్టాలని, అందుకు ప్రాజెక్ట్ నిర్మాణాల్లో చాలా అరుదుగా ఉపయోగించే ఖి కోర్ వాల్ ఖి పద్ధతిలో ఎర్త్ డ్యామ్ నిర్మాణాన్ని చేపట్టాలని నిపుణుల కమిటీ భావిస్తున్నట్లు సమాచారం. సాంప్రదాయ రాక్ ఫిల్మ్ నిర్మాణం వైపు కూడా నిపుణుల కమిటీ ఒక దశలో మొగ్గుచూపింది. తుంగభద్ర డ్యాం గేట్లు మొరాయించిన నేపథ్యంలో ఇక్కడ కూడా గతంలో జరిగిన అనుభవాలను దృష్టిలో ఉంచుకొని అన్నమయ్య ప్రాజెక్టు గేట్ల పటిష్టతకు కూడా చర్యలు చేపట్టాలని నిపుణుల కమిటీ ప్రభుత్వానికి పంపింది. 2021 నవంబర్ 19న ప్రాజెక్టుకు వచ్చిన వరద ఉపద్రవం లో కూడా ప్రాజెక్ట్ ఐదవ నెంబర్ గేటును అధికారులు ఎత్తకుండా పోయిన నేపథ్యంలో గేట్ల పటిష్టతపై నిపుణుల కమిటీ అనుమానం వ్యక్తం చేసింది. అంతేకాకుండా కొత్తగా మరొక స్పిల్ వే నిర్మాణాన్ని చేపట్టాలని కూడా సిఫారసు చేసినట్లు తెలిసింది. డయాఫ్రమ్ వాల్ దెబ్బతిందో లేదో చూడాలని ఆదేశించారు. ఇందుకు అవసరమైన విధానాన్ని కూడా కమిటీ సూచించింది. ప్రతిపాదించిన 8.23 లక్షల క్యూసెక్కుల నీటి విడుదల సామర్థం అనేది దాదాపు కాదని తెలుస్తోంది. ఎందుకంటే బ్యారేజ్ నిర్మాణం పరిశీలన లోనే లేదు. రెండు స్పిల్ వేల మధ్యలో ఎర్త్ డ్యామ్ పక్కా ప్రణాళికతో, పటిష్టంగా వరద దుర్భేద్యంగా నిర్మించాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ ఈ సిఫార్సులన్నీ అమలు చేసేందుకు గతంలో పనులు చేజిక్కించుకున్న రాఘవ ఇన్ఫ్రా సంస్థకు అవకాశాలు ఉన్నాయి. నాడు అధికారులు రూపొందించిన ఎస్టిమేట్ లలో కూడా ఈ పనులు చేపట్టేందుకు పొందుపరిచి ఉన్నారు. అయితే వచ్చిన చిక్కల్లా గతంలో టెండర్లు పిలిచిన ప్రకారం కాకుండా పనులు రాష్ట్ర ప్రభుత్వం నియమించిన నిపుణుల కమిటీ సిఫార్సుల ఆధారంగా పనులు చేపట్టాల్సి ఉంది. ఈ సిఫార్సులు అమలు చేయాలంటే ప్రభుత్వ అనుమతి అనివార్యం. ఎందుకంటే గత ప్రభుత్వ హయాంలో బ్యారేజీ నిర్మాణం ప్రతిపాదనతో 787 కోట్ల అంచనా వ్యయంతో టెండర్లు పిలిచారు. తాజాగా బ్యారేజ్ ప్రతిపాదనను నిపుణుల కమిటీ పక్కన పెట్టింది. ఎర్త్ డ్యామ్ ను కోర్ వాల్ విధానంతో చేపట్టాలని నిపుణుల కమిటీ ప్రభుత్వానికి అందజేసిన మధ్యంతర నివేదికలో పేర్కొంది. ఈ విధానంలో పనులు చేపట్టయితే వందల కోట్ల రూపాయల అంచనా వ్యయం తగ్గే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో జలవనరుల శాఖ జిల్లా అధికారులు రాష్ట్ర ప్రభుత్వానికి ఇప్పుడున్న కమిటీ సిఫార్సు చేసిన పనులు చేపట్టేందుకు డయాఫ్రమ్ వాల్ పరిస్థితి ఎలా ఉందో కనుక్కోవడం, గేట్ల పటిష్టత తెలుసుకొనేందుకు వివిధ పరీక్షలు చేపట్టాల్సి ఉంది. ఈ పనులు చేపట్టిన తర్వాత ఫలితం తెలుసుకుని నిపుణుల కమిటీకి పంపాల్సి ఉంది. తర్వాతనే ప్రాజెక్టు పునర్నిర్మాణం విషయంలో పక్కాగా నిర్ణయం తీసుకునేందుకు అవకాశం ఉంది.ఇందుకు నిధులు అవసరమవుతాయి. కాంట్రాక్టర్ మాత్రం ప్రభుత్వం అనుమతిస్తేనే పనులు చేపడతామని స్పష్టం చేశారు. ఈ పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాల్సి ఉంది. ఎందుకంటే గతంలో పిలిచిన టెండర్లు రద్దు చేయడం, లేదా అదే కాంట్రాక్టర్ కు మరలా అనుమతి ఇచ్చి పనులు చేపట్టేలా నిర్ణయం తీసుకోవాల్సిన అవకాశం మాత్రమే ప్రభుత్వానికి ఉంది. ఈనెల 1న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాజంపేట మండలంలో పర్యటించారు. అన్నమయ్య ప్రాజెక్టు అనువైన చోట పునర్ నిర్మించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని స్పష్టం చేశారు. ఈ తరుణంలో ప్రాజెక్టు అధికారులు ప్రభుత్వ అనుమతి కోసం ఎదురుచూస్తున్నారు.

## పేదలకు వరం సీఎం సహాయనిధి



ఊటుకూరులో పర్యటిస్తున్న చమర్తి

రాజంపేట సెప్టెంబర్8 ప్రభాతవార్త

అనారోగ్యంతో బాధపడే బాధిత కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి వరం లాంటిదని రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు తెలియజేశారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో సీఎం సహాయనిధి చెక్కులు కత్తి సుబ్బరాయుడు 25166, రాగి నూతల వెంకటరమణ 20254, కొప్పర్తి యానాదయ్య 232752, వెంకటసుబ్బయ్య 45798, పెంచలయ్య నాయుడు 79258 రూపాయల చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ మంచి వైద్యం అందుకోలేని పేదలకు సీఎం సహాయనిధి భరోసా ఆర్థిక అందిస్తుందన్నారు. రాష్ట్రం అప్పులోఊబిలో ఉన్న వాటన్నిటిని పక్కనపెట్టి పేదల కోసం మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు పేదల పక్షపాతిగా ఈ నిర్ణయం తీసుకున్నారనన్నారు. ఈ సందర్భంగా నిరుపేద కుటుంబాలు మాట్లాడుతూ మేము హాస్పిటల్లో వైద్యం చేయించుకోలేక మా ఇబ్బందులు చూసి రాష్ట్ర సీఎం నారా చంద్రబాబు నాయుడు తమకు మేలు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు వెంకటేశ్వర్లు, కళాధర్, టైల్స్ నరసింహ, శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

### ఊటుకూరులో పర్యటించిన చమర్తి

తెలుగుదేశం పార్టీలోప్రతి కార్యకర్త తమ కుటుంబ సభ్యుడే అని,టిడిపి కార్యకర్తలకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందనీ, పార్టీని నమ్ముకున్న ప్రతి ఒక్కరికి నాయకత్వం భరోసా ఇస్తుందని, కష్టాల్లో ఉన్న కార్యకర్త కుటుంబాలకి అండగా ఉండడం పార్టీ ధర్మమని జగన్మోహన్ రాజు అన్నారు. ఊట్కూర్ లో ఆయన పర్యటించారు.గుండ్లపల్లి బాను ప్రకాష్ రాజు కుటుంబానికి 5 లక్షల ప్రమాద బీమా చెక్కును వారి కుటుంబ సభ్యులకు చమర్తి జగన్మోహన్రాజు అందించారు. ఈ సందర్భంగా ఆయన భాను ప్రకాష్ రాజు కుటుంబ సభ్యులను పరామర్శించి పార్టీ అండగా ఉంటుందని, భవిష్యత్తులో ఎటువంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని హామీ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాను ప్రకాష్ రాజు తెలుగుదేశం కార్యకర్తగా ఎంతో గొప్పగా పని చేశారని, దురదృష్టవశాత్తు కార్యకర్తను కోల్పోవడం బాధాకరమని, అయితే ఒక కార్యకర్త మరణం పార్టీతో పాటు ఆయన కుటుంబాన్ని కూడా తీరని లోటును కలిగిస్తుందని, అందుకే పార్టీ కనీసం ఆ కుటుంబ సభ్యుల కైనా మంచి చేయాలనే ఉద్దేశంతో ప్రమాద బీమా ను ఏర్పాటు చేసి కుటుంబ పెద్దను కోల్పోయిన కుటుంబాలకు అండగా నిలుస్తుందని, కార్యకర్తలకు ప్రమాద బీమా పథకాన్ని పెట్టి వారికి అన్ని విధాల అండగా నిలుస్తున్న తెలుగుదేశం పార్టీ అధినాయకుడు నారా చంద్రబాబునాయుడుకి, భవిష్యత్ నాయకుడు నారా లోకేష్ కి బాధ్యత కుటుంబం కృతజ్ఞతలు తెలియజేసింది. ఈ కార్యక్రమంలో స్థానిక పార్టీ నాయకులు పెంచలరాజు, సతీష్ రాజు, గీతాంజలి వెంకటరమణ, వేణు, తదితరులు పాల్గొన్నారు.

## మద్యానికి డబ్బు ఇవ్వలేదని తండ్రి పై తనయుడు దాడి

మదనపల్లె క్రైమ్ సెప్టెంబర్ 8 ప్రభాతవార్త.

మద్యానికి డబ్బు ఇవ్వలేదని తండ్రి పై తనయుడు దాడి చేసిన సంఘటన సోమవారం మదనపల్లె మండలంలో జరిగింది. బాధితుడు స్థానిక తాలూక పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని కొత్తపల్లె పంచాయతీ ఈశ్వరమ్మ కాలనీలో నివాసమున్న షేక్ గౌస్ సాహెబ్ (65) వద్ద పెన్షన్ డబ్బు ఉండటంతో, ఆ డబ్బు మధ్యం తాగేందుకు ఇవ్వలని అతని కుమారుడి షేక్ సైఫుల్లా ఒత్తిడి చేశాడు. తండ్రి డబ్బు ఇవ్వక పోవడంతో ఆగ్రహించి న కుమారుడు కర్రతో తండ్రిపై దాడిచేసి తీవ్రంగా గాయపరిచాడు. బాధితున్ని స్థానిక జిల్లా ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు విచారిస్తున్నారు.

## ఆన్‌లైన్ బ్యాంకింగ్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

**- సైబర్ క్రైం ఇన్‌స్పెక్టర్ ఎ.మధు మల్లేశ్వరరెడ్డి**

కడప క్రైం, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:

కడప నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎర్రముక్కపల్లి బ్రాంచ్ ఆధ్వర్యంలో ప్రజలకు మరియు బ్యాంక్ కస్టమర్లకు సైబర్ క్రైం మోసాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సైబర్ క్రైం ఇన్‌స్పెక్టర్ ఎ.మధుమల్లేశ్వరరెడ్డి మాట్లాడుతూ నేటి డిజిటల్ యుగంలో బ్యాంకింగ్ సదుపాయాలను మోసగాళ్లు తమ దురుద్దేశాలకు వాడుకుంటున్నారని తెలిపారు. ముఖ్యంగా బ్యాంక్ కస్టమర్లను లక్ష్యంగా చేసుకొని కేవైసీ అప్‌డేట్, లిమిటెడ్ ఇన్‌క్రీజ్, లోన్ ఆఫర్లు, రివార్డు పాయింట్ల పేర్లతో కాల్స్ చేసి మోసం చేస్తున్నారని చెప్పారు. ఫిషింగ్ వెబ్‌సైట్లు, నకిలీ ఎస్ఎంఎస్‌లు, క్యూఆర్ కోడ్ మోసాలు, యూపీఐ/వాయిస్ కాల్, ఓటీపీ షేరింగ్ మోసాల గురించి వివరంగా చర్చించారు. ప్రజలకు/కస్టమర్లకు ఇచ్చిన ముఖ్య సూచనలు తెలిపారు. బ్యాంక్ సంబంధిత ఓటీపీ, యూపీఐ పిన్, పాస్‌వర్డ్, సీవీవీ నంబర్లు ఎవరితోనూ పంచుకోవద్దన్నారు. ఎస్‌బీఐ లేదా ఏ బ్యాంక్ అయినా ఫోన్ ద్వారా కేవైసీ అప్‌డేట్ అడగదు. అటువంటి కాల్స్ నమ్మవద్దన్నారు. ఎస్ఎంఎస్‌లో వచ్చే అనుమానాస్పద లింకులు క్లిక్ చేయవద్దన్నారు. క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి డబ్బులు రాకుండా మీ ఖాతా నుంచి వెళ్లిపోతోంది. కావునా క్యూఆర్ కోడ్ స్కాన్ చేయవద్దు. అధికారిక ఎస్‌బీఐ యాప్ ద్వారానే లావాదేవీలు చేయాలన్నారు. ఏదైనా మోసపూరిత కాల్/మెసేజ్ వచ్చినప్పుడు వెంటనే 1930 హెల్ప్‌లైన్ లేదా డబ్ల్యాడబ్ల్యూడబ్ల్యూ.సైబర్‌క్రైం.గో.ఇన్‌లో ఫిర్యాదు ఇవ్వాలన్నారు. అలాగే కస్టమర్లకు ప్రతి రోజు బ్యాంకు సిబ్బంది అవగాహన కల్పించాలన్నారు. డిపాజిట్లు/లావాదేవీలు చేసేటప్పుడు ఓటీపీ/యూపీఏ మోసాల గురించి చిన్న సూచనలు ఇవ్వాలని బ్రాంచ్‌లో కస్టమర్లకు కనిపించేలా సైబర్ సేఫ్టీ పోస్టర్లు, బ్యానర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ మేనేజరు, సిబ్బంది, సుమారు 50 మంది కస్టమర్లు పాల్గొని విలువైన సూచనలను పొందారు. కార్యక్రమంలో భాగంగా జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన సైబర్ నేరాల నుంచి ప్రజలను అప్రమత్తంగా చేస్తూ అవగాహన కల్పించే పోస్టర్లను సైబర్ క్రైం ఇన్‌స్పెక్టరు మధుమల్లేశ్వరరెడ్డి బ్యాంకు అధికారులు ఆవిష్కరించారు. జిల్లా ఎస్పీ ఈజీ అశోక్‌కుమార్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. భవిష్యత్తులో కూడా ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు కొనసాగుతాయని సైబర్ క్రైం ఇన్‌స్పెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బీఐ ఎర్రముక్కపల్లి బ్రాంచ్ చీఫ్ మేనేజర్ దస్తగిరి, చీఫ్ మేనేజర్ ఆర్‌బీవో ఎస్‌బీఐ నూతన్ కుమార్, ఖాతాదారులు, సైబర్ క్రైం పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## వాళీశ్వర ఆలయంలో గుప్త నిధులు కోసం తవ్వకాలు.

రామసముద్రం సెప్టెంబర్ 8 ప్రభాతవార్త



గుప్తనిధుల కోసం వాళీస్వరస్వామి ఆలయంలో ఆదివారం రాత్రి తవ్వకాలు జరిగినట్లు ఆలయ ప్రధాన అర్చకులు లోకనాథ స్వామి పోలీసులకు పిర్యాదు చేశారు.మండలంలోని ఆర్ నడింపల్లి పంచాయతీ బలసముద్రం సమీపంలో ఉన్న వాళీశ్వర స్వామి ఆలయంలో గుప్తనిధుల కోసం తవ్వకాలు జరిగినట్లు ఆలయ ప్రధాన అర్చకులు లోకనాధ స్వామి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, వంశపారంపర్యంగా మా కుటుంబానికి చెందిన వారు వాళీశ్వర స్వామి ఆలయంలో పూజలు నిర్వహిస్తామని తెలిపారు.వాళీశ్వరస్వామి ఆలయం బల్ల సముద్రం నుంచి దాదాపు 5 కిలోమీటర్ల దూరంలో కొండపై వెలిశాడని, కనుక ప్రతి సోమవారం ఉదయం వెళ్లి మా కుటుంబానికి చెందిన వారితో వెళ్లి స్వామివారిని అభిషేకాలు చేసి పూజలు ముగించుకుని సాయంత్రం బల్ల సముద్రం లోని మా ఇంటికి చేరుకుంటామని తెలిపారు.ఇందులో భాగంగానే సోమవారం నా బామ్మర్ది తో కలసి వాళీశ్వరస్వామి కొండపైకి చేరుకుని ఆలయం వద్దకు వెల్లగానే ఎవరో గుర్తు తెలియని గుప్తనిధుల కోసం వాళీస్వరస్వామి ఆలయంలో గోడలను వెల్లడించారు.ఈ దృశ్యం చూసిన నేను నా భార్య తమ్ముడు పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేశామని, గతంలో కూడా ఈ ఆలయంలో గుప్తనిధుల కోసం తవ్వకాలు జరిగినట్లు లోకనాధస్వామి తెలిపారు.కనుక సంభదించిన పోలీస్ అధికారులు గుప్తనిధుల కోసం తవ్వకాలు జరిపిన వారిపై చట్టపైన కఠిన చర్యలు తీసుకోవాలని పిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు.

## చేనేత కార్మికులను ఆదుకోవాలి

రాజంపేట సెప్టెంబర్8 ప్రభాతవార్త



లంకాదినకర్‌కు వినతిపత్రం అందజేస్తున్న రమేష్ నాయుడు

సోమశిల ప్రాజెక్టు కింద గుంపునకు గురై మండలంలోని బోయన పల్లెలో పునరావాసం ఏర్పాటు చేసుకున్న చేనేత కార్మికులను ఆదుకోవాలని రాష్ట్ర 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంక దినకరకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతుగుంట రమేష్ నాయుడు వినతి పత్రం అందజేశారు.చేనేత కార్మికులకు వర్క్ షెడ్లు , మునక ప్రాంతం నుండి వచ్చిన వారందరికీ ఇంటి పట్టాలు రిజిస్ట్రేషన్ కు అవకాశం ఇవ్వాలనీ కోరారు.రాజంపేటలోని బిజెపి కార్యాలయంలో 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్ కు చేనేత కార్మికులకు వర్క్ షెడ్లు మునక ప్రాంతం నుంచి వచ్చిన బోయినపల్లి , సిద్ధవటం ,ఒంటిమిట్ట మండలాలలోని మాధవరం 1!!2 ఉప్పరపల్లి లో నివసిస్తున్న వారికి ఆనాడు ఎన్డీఏ ప్రభుత్వం పట్టాలిచ్చిందన్నారు. వారికి రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం లేదు ఏదైనా తమ పిల్లల చదువులకు బ్యాంకులో రుణం కోసం ఆ ఇంటిని పెట్టి తీసుకునే అవకాశం లేదన్నారు. ఇంటి పట్టాలన్నీ కూడా ఈ ఎన్డీఏ ప్రభుత్వం రిజిస్ట్రేషన్ కు అవకాశం కల్పించాలని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పీ పాపయ్యకోరారు. ఈ సందర్భంగా 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్ మాట్లాడుతూ సోమశిల మనకు ప్రాంతం నుంచి వచ్చి ఇక్కడ నివసిస్తున్న వారందరి ఇంటి పట్టాలను రిజిస్ట్రేషన్కు అవకాశం కల్పించాలని ప్రభుత్వం దృష్టికి తీసుకొని పోయి వెంటనే సమస్యను పరిష్కరిస్తామని వారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టుపోగుల ఆదినారాయణ ,కూటమి నాయకులు మందపల్లి శ్రీనివాసులు ఉద్దండం సుబ్రహ్మణ్యం, బిజెపి పట్టణ అధ్యక్షులు వివి రమణ మాజీ పట్టణ అధ్యక్షులు ఆర్ వెంకటసుబ్బయ్య నాయుడు ,బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం రమణయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి ఎం గిరీష్ ,పట్టణ ఉపాధ్యక్షులు జికే నాగరాజు ,బీజేవైఎం మండల అధ్యక్షులు పత్తిపాటి నవీన్ కుమార్ ,పట్టణ ఉపాధ్యక్షులు రమణారెడ్డి, మండల ఉపాధ్యక్షులు సుబ్రహ్మణ్యం నాయుడు, బిజెపి సీనియర్ నాయకులు హిమగిరి యాదవ్ ,గాదెల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. రాజంపేటకు పోతు గుంట రమేష్ నాయుడు స్వగృహానికి వచ్చిన సందర్భంగా వారికి శాలువా మెమెంటో గజమాలతో ఘనంగా స్వాగతం పలకడం జరిగింది.

## పులివెందుల నెంబర్ 1 మార్కెట్ గా తీర్చిదిద్దుతాం

**రైతుల ముసుగులో రాజకీయం చేస్తే సహించేది లేదు**

**నిజమైన రైతుకు న్యాయం చేస్తాం**

**గత పాలక వర్గం పట్టించు కోకపోవడం వల్లే సమస్యలు**

**నేడు రైతులతో వ్యాపారు లతో అర్థవంతమైన చర్చలు**

**ఈ ప్రాంతంలో కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు కృషి చేస్తాం**

**నియోజకవర్గ ఇన్చార్జ్ బీటెక్ రవి**

పులివెందుల, సెప్టెంబరు 8, ప్రభాత వార్త:

రైతుల ముసుగులో రాజకీయం చేస్తే సహించేది లేదు అని నిజమైన రైతులకు న్యాయం చేస్తామని గత పాలక మండలి పట్టించుకోక పోవడం వలనే సమస్యలు ఉత్పన్న మయ్యాయి నేడు రైతుల ప్రతినిధులతో వ్యాపారులతో కలిపి అర్థవంతమైన చర్చలు జరుపుతామని పులివెందుల నియోజక వర్గ ఇన్చార్జి మారెడ్డి రవీంద్రనాథ రెడ్డి అన్నారు. మాజీ జడ్పీటీసీ సభ్యులు పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి,మార్కెట్ యార్డ్ చైర్మన్ అమరనాథ్ యాదవ్ తో కలిసి సోమవారం సాయంత్రం మార్కెట్ యార్డ్ లో ఉన్న చీనీ మార్కెట్ ను పరిశీలించారు. వ్యాపారులు సిండికేట్ అయి రైతులకు అన్యాయం చేస్తున్నారు అని కొంత మంది రైతులతో కలిసి ఉదయం వైసీపీ నాయకులు నిరసన వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. దీనితో బిటెక్ రవి మార్కెట్ యార్డ్ ను పరిశీ లించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు అని రైతులకు సరైన గిట్టుబాటు ధరలు కల్పిస్తామని రైతుల కోసం ఏమైనా చేస్తామన్నారు. రైతులను దళారులు మోసం చేస్తే సహించేది లేదు అని ఎవరికి నష్టం లేకుండా చర్యలు తీసుకుంటామని గ్రేడింగ్ వ్యవస్థను అమలు చేస్తామని తెలిపారు. మొత్తం 30 మంది పైగా లైసెన్సులు కలిగి ఉంటే కేవలం పది లోపే వ్యాపారస్థులు కొనుగోళ్లు చేపడుతున్నారు అని అంతే కాకుండా రైతులతో తక్కువ ధరకు కొనుగోలు చేసి రాత్రి సమయంలో డిల్లీ వ్యాపారు లకి తరలిస్తున్నట్టు సమాచా రం ఉందనీ కావున మార్కెట్ ఎట్టి పరిస్థితుల్లో రాత్రులు జరగదనీ ఉదయం నుంచి సాయంత్రం 4:00 గంటల వరకె జరిగేలా అధికారులు చర్యలు తీసుకొనేలా చేస్తామని తెలిపారు. నేడు రైతుల ప్రతినిధులతో వ్యాపారులతో కలిపి అర్థవంతమైన చర్చలు జరుపుతామని అన్నారు. ఈ ప్రాంతములో ఫ్రూట్ ప్రాసెసింగ్ విధానం చేపట్టే కర్మాగారం ఏర్పాటుకు కృషి చేస్తామని అలాగే కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు చేయడానికి కృషి చేస్తామని ఈ ప్రాంత రైతులకి ఎటువంటి నష్టం జరగకుండా చర్యలు తీసుకుంటాం అన్నారు. అనంతరం మాజీ జడ్పీటీసీ పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లా డుతూ రైతులు తెచ్చిన రెండు టన్నుల లోపు సరుకుకు ఎక్కువ రేట్ పెట్టీ ఎక్కువ టన్నుల సరుకు కు వ్యాపారస్థులు తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారు అని అలాగే రైతుల కోరినట్టుగా నేటి నుంచి వేలం పాటను కనీసం ఐదు వందల హెచ్చు పాడేలా చర్యలు తీసుకుంటాం అన్నారు. జాతీయ స్థాయిలో రేట్లు పడిపోయాయి అని ఇది కూడా తక్కువ ధరలు పలకడానికి ఒక కారణం అన్నారు. మార్కెట్ చైర్మన్ గడ్డం అమర్నాథ్ యాదవ్ ఆధ్వర్యంలో కొత్త పాలకవర్గం ఏర్పాటు చేయడం జరిగింది మార్కెట్ అధికారులు, రైతులతో సమావేశం ఏర్పాటు చేసి రైతులు నష్టపోకుండా చర్యలు తీసుకుంటాం అన్నారు.రాబోయే రోజుల్లో కోల్డ్ స్టోరేజ్ లు ఏర్పాటు చేయడానికి సీఎం చంద్రబాబు కుడా సానుకూలంగా ఉన్నాడు .పులివెందుల మార్కెట్ ను నెంబర్ వన్ గా అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌యార్డ్ చైర్మన్ అమర్నాథ్‌యాదవ్ అధికారులు రైతులు పాల్గొన్నారు.



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న బీటెక్ రవి

# ఆర్థిక, విద్యారంగ సమస్యలపై రణభేరిని జయప్రదం చేయండి

**పీలేరు సెప్టెంబర్ 8 ప్రభాతవార్త :**

ఏళ్లతరబడి అపరిష్కృతంగా ఉన్న ఆర్థిక, విద్యారంగ సమస్యలు పరిష్కారం కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా సెప్టెంబర్ 15 నుండి 19 వరకు జరగనున్న ఖియుటిఎఫ్ రణభేరిఖి ని జయప్రదం చేయాలని యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జాబీర్, కోశాధికారి చంద్రశేఖర్ పిలుపు నిచ్చారు. సోమవారం పీలేరులో రణభేరి గోడ పత్రికలను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ నాయకులు మాట్లాడుతూ ఉమ్మడి సర్వీసు రూల్స్ సమస్యకు పరిష్కారం చూపడం లేదని, బదిలీలు, ఉద్యోగోన్నతులు పూర్తై మూడు నెలలు కావస్తున్నా ఉపాధ్యాయులు ఇంకా పాత స్థానాల్లోనే కొనసాగుతున్నారని, మూడు నెలలుగా మినిమం టైం స్కేల్ ఉపాధ్యాయులకు వేతనాలు లేకున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ప్రభుత్వాలు మారినా ప్రపంచబ్యాంక్ సాల్ట్ పథకం రాష్ట్రంలో అమలు చేయడం ద్వారా 3వ వంతు ప్రాథమిక పాఠశాలలు ఇప్పటికే సింగిల్ టీచర్ స్కూళ్లుగా మారిపోయాయని, సగానికి పైగా ఉన్నత పాఠశాలలు సింగిల్ సబ్జెక్టు టీచరు స్కూళ్లుగా తయారయ్యాయని చెప్పారు. స్కూలు అసిస్టెంట్లను సర్ ప్లస్ పేరుతో క్లస్టరు టీచర్లుగా, ప్రైమరీ స్కూలు హెడ్మాస్టర్లుగా పనిచేయాల్సిన పరిస్థితులు కల్పించారని ఎద్దేవా చేశారు. ప్రభుత్వం నాణ్యమైన విద్యను అందిస్తామని ఓవైపు చెబుతూనే, మరోవైపు ప్రభుత్వ పాఠశాలల నుండి విద్యార్థులు ప్రైవేటుకు తరలి పోయేలా కార్యక్రమాలు రూపొందిస్తున్నారని, విద్యా సంవత్సరం ప్రారంభంలోనే ఖియోగాంధ్రఖి, ఖిమెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ఖి అంటూ బోధనకు ఆటంకం కలిగించే పని కావాలనే చేస్తున్నారని విమర్శించారు. ఖి ఎన్రోల్మెంట్ డ్రైవ్ఖికు పిలుపునిచ్చి తల్లుల ఖాతాల్లో డబ్బులు జమ చేయడం, అదే సమయంలో ట్రైనింగ్ పేరుతో ఉపాధ్యాయులను బడికి దూరం చేసారని, తద్వారా తల్లిదండ్రులకు, సమాజానికి ప్రభుత్వ బడి పట్ల నమ్మకం లేకుండా చేస్తున్నారని విమర్శించారు. బోధనేతర కార్యక్రమాల చుట్టూ ఉపాధ్యాయులను ఊపిరి అడకుండా చేస్తున్నారని విమర్శించారు. ఆన్లైన్, అప్లోడింగ్ కార్యక్రమంగా విద్యాశక్తి కార్యక్రమాన్ని మార్చివేసి, స్వచ్ఛందం అంటూనే ఉపాధ్యాయులను ఒత్తిడికి గురిచేస్తున్నారన్నారు. పరీక్షల మూల్యాంకనం ఉపాధ్యాయులకే పరీక్షగా మార్చివడేసారన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు న్యాయంగా అందాల్సిన 12వ పి.ఆర్.సి ఊసే లేదని, ఈ కాలంలో కనీసం ఒక్క డిఏ కూడా ఇవ్వకపోగా, వేలాది కోట్లుగా పేరుకుపోయిన బకాయిలు ఎప్పుడు చెల్లిస్తారో తెలియని పరిస్థితి రాష్ట్రంలో ఏర్పడిందని తెలిపారు. సిపిఎస్ రద్దు విషయం మాట్లాడక పోగా, కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మెమో 57 సైతం అమలు చేయడం లేదని తీవ్రంగా విమర్శించారు. ఆర్థిక సమస్యలతో బాటు విద్యారంగ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని, ఉపాధ్యాయులు స్వేచ్ఛాయుత వాతావరణంలో బోధనపై కేంద్రీకరించే పరిస్థితులను కల్పించాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 15 నుంచి 19 వరకు యుటియఫ్ తలపెట్టిన కార్యక్రమానికి ఉపాధ్యాయులందరూ మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా మాజీ గౌరవాధ్యక్షుడు రాధాకృష్ణ, జిల్లా కౌన్సిలర్ వెంకటరమణ, చిన్నరెడ్డెప్ప, విజయకుమార్, పీరయ్య, ఆదినారాయణ, కామేశ్వర తదితరులు పాల్గొన్నారు.



గోడపత్రికలను ఆవిష్కరిస్తున్న యుటిఎఫ్ నాయకులు

## సమస్యలను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలి

**దువ్వూరు, సెప్టెంబర్ 08, ప్రభాతవార్త:**



ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చే వివిధ రకాల సమస్యలను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని తహసిల్దార్ సంజీవరెడ్డి, ఎంపీడీవో రామకృష్ణాలు అన్నారు. సోమవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులు అందరూ కలిసి ప్రజా సమస్యల పరిష్కార వేదికను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుండి వినతి పత్రాలను స్వీకరించారు. ఎక్కువగా రోడ్లు ఈ సర్వేలో పొరపాట్లు, తమ భూముల సర్వే కోసం వినతి పత్రాలను అందజేశారు. వీటిని సంబంధిత అధికారులకు పంపుతున్నట్లు పేర్కొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ శాఖకు సంబంధించిన వినతి పత్రాన్ని ఆ శాఖకు పంపుతున్నామని నిర్ణీత గడువులోగా వాటికీ పరిష్కారం చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈలు శివకుమార్, సుబ్రహ్మణ్యం, ట్రాన్స్ కో ఎఈ రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఏడుగురు జూదరులు అరెస్ట్

**పెండ్లిమర్రి, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:**

మండలంలోని మిట్టమీదపల్లి గ్రామం స్మశాన వాటిక వద్ద సోమవారం ఉదయం 11 గంటలకు జూదమాడుతున్న ఏడుగురిని అరెస్టు చేసి వవారి వద్ద నుంచి రూ.17,395 నగదు, పేక ముక్కలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై జి.మధుసూదన్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవని ఏదైనా సమాచారం తెలిస్తే దయల్ 112, లేదా 9121100527 నంబరుకు తెలపాలన్నారు.

## నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం..

**పెండ్లిమర్రి, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:**

వెల్లటూరు సబ్ స్టేషన్ నందు మరమ్మతుల కార్యక్రమం చేపట్టడం జరిగిందని తదావరా మండలంలోని వెల్లటూరు, తువ్వ ఫీడర్ అగ్రికల్చర్‌కు ఇచ్చే కరెంటు సరఫరా ఉదయం 3 నుంచి మధ్యాహ్నం 12 వరకు అలాగే పెండ్లిమర్రి రూరల్ సప్లై మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 6 వరకు మళ్లీ తిరిగి రాత్రి 9 గంటల నుంచి 12 వరకు సరఫరా ఇవ్వడం జరుగుతుందని ఏఈ తెలిపారు. కావునా రైతులు, ప్రజలు సహకరించాలని కోరారు.

## నేరాలకు పాల్పడిన ఇద్దరు ముద్దాయిలు అరెస్ట్

**కడప క్రైం, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:**

గత కొన్ని రోజులుగా చిన్నచౌకు పోలీస్ స్టేషన్ పరిధిలో గుర్తు తెలియని ఆగంతకులు పశువులను వధించడంతో ఆ విషయమై ప్రజల్లో ఇతరత్రా అనుమానాలు కలిగి మత విద్వేషాలకు దారి తీసే విధంగా సమాజంలో ఉద్రిక్తతలు కలుగుతండడంతో దానిని ఎంతో నిబద్ధతతో చేధించడానికి పోలీసులు కృషి చేసి చివరికి ఆవును మరియు ఎనుమును రహస్యంగా వధించిన ఇద్దరు ఆగంతకులను సోమవారం పట్టుకున్నారు. శంకరాపురంలో నివాసం ఉన్న కడిమల్ల చంద్రశేఖర్ పెంచుకుంటున్న ఒక ఆవును మేత కోసం వదిలడంతో జులై 12న రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఆవును చంపారు. మత విద్వేషాలకు కారణం అవుతుందన్న ఉద్దేశంతో పోలీసులు ఈ కేసును ఛాలెంజ్‌గా తీసుకొని ప్రయత్నం చేశారు. ఇదే తరుణంలో ఈనెల 6వ తేదీ ఒక ఎనుమును చంపి శరీర అవయవాలను కోయడానికి ప్రయత్నించడంతో అది గమనించి పట్టుకోవడానికి ప్రయత్నం చేయగా పారిపోవడంతో ఆ విషయాన్ని వెంటనే పోలీసు వారికి ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు వెంటనే రంగంలో దిగి సీసీ కెమెరాల ద్వారా తీవ్రంగా కృషి చేసి ఇద్దరు ఆగంతకులు కడప నగరానికి చెందిన సారకుక్కల నగేష్, చెన్నూరు నివాసి నెలటూరు చంటిలను అరెస్టు చేసి వారి వద్ద నుంచి పశువులను వధించడానికి ఉపయోగించిన కత్తిని స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ముద్దాయిలను విచారించగా తాము పశువులను మాంసం అమ్ముకొని సొమ్ము చేసుకోవడానికి అలవాటు పడి ఈ విధంగా నేరాలకు పాల్పడినట్లు ఒప్పుకున్నారు. ఈ నేరానికి కేవలం మాంసం అమ్ముకోవడం తప్ప ఇతర మత సంబంధిత అంశాలు లేవని పోలీసులు తేల్చారు. ప్రజలు పూర్తి వాస్తవాలు తెలుసుకోవాలని ఎలాంటి అపోహలకు వెళ్లరాదని పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ కేసును అత్యంత చాకచక్యంగా చేధించి ముద్దాయిలను అరెస్టు చేసిన చిన్నచౌకు ఇన్‌స్పెక్టర్ ఓబులేసును, ఎస్సైలు రాజరాజేశ్వర్‌రెడ్డి, రవికుమార్, సిబ్బంది శివకుమార్, వేణు, ఖాదర్ హుసేన్, సుధాకర్ యాదవ్, ఓబులేసు, ఇతర సిబ్బందిని కడప జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్ అభినందించడం జరిగింది.

## పులివెందుల చీని దళారుల సిండికేట్ అరికట్టాలి

**పులివెందుల , సెప్టెంబరు 8, ప్రభాత వార్త:**

స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో మార్కెట్ ప్రాంగణంలో నిర్వహిస్తున్న చీనీ కాయల మండీని సిపిఐ పులివెందుల ఏరియా కార్యదర్శి వెంకట రాములు ఏరియా నాయకులతో కలిసి సందర్శించారు ఉదయం నుంచి కొనుగోలు ఆపేసి నిరసన తెలియజేస్తున్న రైతులను కలిసి వారి సమస్యలను తెలుసుకున్నారు అనంతరం మీడియాతో మాట్లాడుతూ వేలంపాట నిర్వహిస్తున్న వ్యాపారస్తులు బయటనుంచి ఢిల్లీ కలకత్తా ప్రాంతాలకు ఎగుమతి చేసే దళారులను వేలంపాట ఎవరిని వెయ్యకుండా అడ్డుకుంటున్నారని వ్యాపారస్తులంతా సిండికేట్‌గా మారి రైతులకు నష్టం చేకూరుస్తున్నారని మార్కెట్ మొదలైనప్పుడు సూటు లేదు గేటు లేదని ప్రచారం చేసి ఇప్పుడు 8 శాతం కమిషన్ ను రైతుల నుంచి వసూలు చేస్తున్నారని, దీని ద్వారా రైతులను దోచుకుంటున్నారని అదేవిధంగా అధికారుల పర్యవేక్షణ ఏ మాత్రం లేకుండా వేలంపాట నిర్వహిస్తూ దళారులే సిండికేట్ అయి రైతులను నష్టపరుస్తున్నారని గతంలో అధికారుల దృష్టికి విషయాన్ని తీసుకెళ్లినప్పటికీ అధికారులు నిమ్మకు నీరేత్తినట్టు వ్యవహరిస్తూ చోద్యం చూస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు బుర్రి ఈశ్వరయ్య, సింహాద్రిపురం మండల కార్యదర్శి అమీర్ భాష, మస్తాన్, ఈశ్వరయ్య, ముని రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**కేవీపల్లె సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:**

రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని గ్యారంపల్లెలో చోటు చేసుకుంది. వివరాలిలావున్నాయి. గ్యారంపల్లె పంచాయతీ కొత్తపల్లెకు చెందిన గండికోట రమణ (50) ఆదివారం రాత్రి ద్విచక్రవాహనంలో పక్క గ్రామానికి వెళ్లి తిరిగి స్వగ్రామానికి బయలుదేరాడు. అయితే చిత్తూరు కడప జాతీయ రహదారిలో రోడ్డు పక్కన ఆగి ఉన్న లారీని చీకటిలో గమనించగా ఢీకొన్నాడు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ ఆయన్ను చికిత్స నిమిత్తం పీలేరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం తిరుపతి రుయాకు తరలించారు. అయితే అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ చిన్నరెడ్డెప్ప తెలిపారు.

## హామీలు నెరవేర్చని బాబు పాలన..

**కడప కార్పొరేషన్ సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:**



తెదేపా అధికారంలోకి వచ్చాక అర్హులకు సంక్షేమ ఫలాలు అందడం లేదు. అభివృద్ధి ఏమాత్రం జరగలేదని రాష్ట్రం అప్పుల ఆంధ్ర ప్రదేశ్ గా మారిపోయిందని మాజీ డిప్యూటీ సీఎం ఎస్.బి. అంజాద్ భాష, కడప మేయర్ కే.సురేష్ బాబు, ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి, ఈస్ట్, వెస్ట్, నార్త్, సౌత్ జోన్ ల అధ్యక్షులు ఐస్ క్రీమ్ రవి, రామ్మోహన్ రెడ్డి, ఇలియాస్, నాగమల్లారెడ్డి లు విమర్శించారు. టిడిపి అధికారంలోకి వచ్చాక అవినీతి ఎక్కువైందని, అభివృద్ధి జరగలేదని, సంక్షేమాలు అర్హులకు అందడం లేదని విమర్శించారు. సోమవారం కడప ఐటిఐ దగ్గర సంఘం ఫంక్షన్ హాల్లో బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి ఉద్యమాల పుట్టిన పార్టీ, పార్టీకి కార్యకర్తలే బలం. వారికి ఎల్లప్పుడూ అండగా నిలుస్తాం. వాళ్ల సమస్యలు మా సమస్యలే అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు దాసరి శివప్రసాద్, బంగారు నాగయ్య, జిల్లా కార్యదర్శి రమేష్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి జయచంద్రారెడ్డి, జిల్లా యువజన అధ్యక్షుడు దేవి రెడ్డి ఆదిత్య, జిల్లా మహిళా అధ్యక్షురాలు టిపి.వెంకటసుబ్బమ్మ, జిల్లా విద్యార్థి విభాగ అధ్యక్షుడు గురుసాయి దత్త, బసవరాజు, బాబు, సుబ్బరాయుడు, పస్తం అంజి, పవర్ అల్తాఫ్, అర్జున్, సిందే రవిచంద్ర, వినోద్, చైతల్య, చెన్నయ్య, సంపత్, అరిఫుల్లా, జిలాన్, షఫీ, చాక్లెట్ గౌస్, అలీ అక్బర్, రఫీ, బసవరాజు, పాలొన్నారు.

## ఫిజియోథెరపీ మానవతా దృక్పథంతో కూడిన వృత్తి

**ప్రొద్దుటూరు అర్బన్, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త :**



వియస్ఎం కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరఫి నందు ప్రపంచ ఫిజియోథెరఫి రోజు వేడుకను ఘనంగా సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రొదుటూరులోని ప్రముఖ ఆర్థో డాక్టర్లు, ఫిజియోథెరఫిస్టు ముఖ్య అతిధులుగా విచ్చేసి ఫిజియోథెరఫీ ప్రాముఖ్యత గురించి వివరించారు. ఫిజియోథెరపీ మానవతా దృక్పథంతో కూడిన వృత్తియని కొనియాడారు. డిప్లమా పూర్తి ఐన తరువాత ప్రపంచవ్యాప్తంగా వున్న ఉద్యోగ అవకాశాలు గురించి వివరించారు. కేవలం ధనాపేక్ష కోసమే కాకుండా మానవత్వంతో కూడిన వైద్యం చేయాలని సలహా ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డా"రమేష్. ఆర్థో, డా"సత్యాప్రవీన్ కుమార్. ఫిజియోథెరపిస్ట్, డా" కృష్ణమోహన్ ఫిజియోథెరపిస్ట్, డా" మొహమ్మద్ రఫీ ఫిజియోథెరపిస్ట్, డా"వీరకుమార్ రెడ్డి అసిస్టెంట్ ప్రొఫెసర్ రాయలసీమ కాలేజ్ ఆఫ్ ఫీజియో ఎద్యుకేషన్, జిల్లా ఆసుపత్రి నుండి డా"అలీ అక్బర్, డా" ఆసిఫా, మరియు నూర్ మొహమ్మద్, మస్తాన్ వలీ, ఆజాద్ పాల్గొన్నారు. కరెస్పండెంట్ డా" అలీ అక్బర్ అతిథులకు పుష్ప గుచ్ఛలతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. కళాశాల సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళుతున్న ఆర్టీసీ డిపో మేనేజరు

**పీలేరు సెప్టెంబర్ 8 ప్రభాతవార్త :**



పీలేరు ఆర్టీసీ డిపో మేనేజరుగా పనిచేస్తున్న బి. నిర్మల తిరుపతికి బదిలీ అయ్యారు. సోమవారం స్థానిక ఆర్టీసీ ఉద్యోగులు డిఎంను తన కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలిపి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో పీలేరు ఆర్టీసీ డిపోకు ఇంచార్జ్ డిఎంగా నిర్మల బాధ్యతలు చేపట్టారు. ఏడు నెలల కాలం పాటు పనిచేసిన డిఎం ఉద్యోగులతో మమేకమై డిపో అభివృద్ధికి ఎంతో కృషి చేశారు. ప్రస్తుతం ఆమె తిరుపతి ఆర్టీసీ కమర్షియల్ విభాగానికి అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ గా బదిలీపై వెళుతున్నారు. ఈ స్థానంలో గూడూరు ఆర్టీసీ డిపో నుంచి మొహమ్మద్ రోషన్ పీలేరు డిపోకు ఇంచార్జ్ మేనేజర్ గా బదిలీపై రానున్నారు. ఈ కార్యక్రమంలో సిఐ ధనుంజయులు, బస్టాండ్ మేనేజరు బాబు నాయక్, సిస్టం సూపర్వైజర్లు కెసియస్ రెడ్డి, హుసేన్, ఏడీసీలు ఎల్లయ్య, కెకె నాయుడు, పిఆర్ మోహన్, నరసింహా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ముద్దాయికి 7సంవత్సరాలు జైలు శిక్ష

**కలికిరి, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:**

కలికిరి మండలంఇందిరమ్మ కాలనీలో నివాసం ఉన్న ముల్లంగి రమేష్ ఫిర్యాదుపై ముద్దాయి గడ్డం శ్రీనివాసులు, వెంకటేశ్వరపురం కాలనీకి చెందిన గడ్డం శ్రీనివాసులుపై చీటింగ్ కేసు నమోదు చేసిన అప్పటి ఎస్సై పురుషోత్తంరెడ్డి దర్యాప్తు చేసి కోర్టు నందు ఫైల్ చేసిన కేసులో సోమవారం ముద్దాయికి 7 ఏళ్ల జైలు శిక్ష, రూ.20వేలు జరిమానాను జడ్జీ గురు అరవింద్ విధించారు. ఇంటి జాగా ఎంజాయ్‌మెంట్ సర్టిఫికెట్‌లో ఎమ్మార్వో సంతకం ఫోర్జరీ చేసి మోసం, చీటింగ్ కేసులో ఈ శిక్ష విధించారు. కేసు వాదనలో విశిష్ట ప్రతిభ కనబరిచిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ శంకర్, కేసు పర్యవేక్షణలో ఉన్న రాయచోటి డీఎస్పీ ఎంఆర్ కృష్ణమోహన్, కలికిరి ఇన్‌స్పె క్టర్ ఎస్.అనిల్‌కుమార్, సాక్షులను సమయానికి కోర్టులో ప్రవేశపెట్టిన కోర్టు కానిస్టేబుల్ (3753) రెడ్డప్పలను జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు అభినందించారు.

## ఎంపీని కలిసిన మాజీ ఎమ్మెల్యే



**పీలేరు సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:**

రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి మధ్యంతర బెయిల్ పై విడుదల కావడంతో హైదరాబాదులోని ఎంపీ నివాసంలో సోమవారం మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యేతో పాటు పీలేరు నియోజకవర్గానికి చెందిన హరి ప్రసాద్ రెడ్డి, డాక్టర్ ఇక్బాల్ అహ్మద్, గజ్జల శీన్ రెడ్డి, గజ్జల శృతి, భాను ప్రకాష్ రెడ్డి, సుంకర చక్రధర్, పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి, సునీల్ రెడ్డి, వినోద్ కుమార్, బులైట్ శేఖర్, విక్టరీ వెంకటరమణారెడ్డి, తదితర వైసిపి నాయకులు ఉన్నారు.

## మండల ప్రజ సమస్యల పరిష్కారమే నా ధ్యేయం



**ఒంటిమిట్ట సెప్టెంబర్ 08 ( ప్రభాతవార్త)**

రాజంపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చమర్తి. జగన్మోహన్ రాజు ఆదేశాలపై ఒంటిమిట్ట మండలం రాచగుడిపల్లి పంచాయతీలో సోమవారం ఒంటిమిట్ట జడ్పిటిసి సభ్యుడు అడ్డలూరి. ముద్దు కృష్ణారెడ్డి పర్యటించడం జరిగింది. ముందుగా ఆయన బెస్తపల్లి గ్రామ ప్రజలు ఆయనకు పూలమాలతో ఆహ్వానం పలకడం జరిగింది. ఆ గ్రామంలోని పొలిమేర అవతల కొండపై వెలసిన పురాతన శివాలయాన్ని దర్శించి అభిషేకాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. గ్రామంలో పర్యటించి అక్కడి ప్రజల యోగక్షేమాలు తెలుసుకొని గ్రామ సమస్యలపై ప్రత్యేక దృష్టి పెడతానని జడ్పిటిసి సభ్యుడు తెలియజేశాడు. గ్రామంలోని నాయకులతో సమావేశమై ప్రజల సమస్యలను తెలుసుకోవడం జరిగింది. సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకుని వచ్చినట్లయితే ప్రభుత్వానికి, జిల్లాస్థాయి అధికారులకు సిఫారసు చేసి సత్వరమే సమస్యలు పరిష్కారం అయ్యేందుకు తన వంతుగా కృషి చేస్తానని తెలిపాడు. పంచాయతీ ప్రజలందరూ సమిష్టిగా ఉండి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని తెలియజేశాడు. ఈ కార్యక్రమంలో బెస్తపల్లి గ్రామ దేశం పార్టీ నాయకులు గుడి .వెంకట రమణ,( పొట్టి రమణ), అద్దాల చెన్నయ్య, పొడుగు వెంకటరమణ, మండల ప్రధాన కార్యదర్శి బొబ్బిలి రాయుడు, ఎంపీటీసీ భాష, బూత్ కమిటీ సభ్యుడు చంద్రమోళి, కె. హరినాథ్ రెడ్డి, పంచాయతీ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన కుటుంబానికి 5 లక్షలు ఆర్థిక సహాయం

**బ్రహ్మంగారిమఠం సెప్టెంబర్ 08 ప్రభాతవార్త**



మండల పరిధిలోనికొత్త బసాపురం నివాసి కొక్కు శ్రీకాంత్ కొద్ది నెలలు కిందట రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబానికి జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆవేదన వ్యక్తం చేసి ఐదు లక్షల రూపాయలను ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు మైదుకూరు నియోజకవర్గం జనసేన ఇంచార్జ్ పందింటి మల్హోత్రా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొక్కు శ్రీకాంత్ జనసేన కార్యకర్తగా పార్టీ సభ్యత్వం పొందిన కొద్ది నెలల కింద రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం తో సోమవారం కొక్కు శ్రీకాంత్ అమ్మ కొక్కు మల్లీశ్వరి ఆమె నివాసంలో ఆమెతో మాట్లాడి పార్టీ మీకు ఎప్పుడు అండగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా 5 లక్షల చెక్కును ఆమెకు అందజేశారు. అనంతరం కొక్కు శ్రీకాంత్ అమ్మ కొక్కు మల్లేశ్వరి మాట్లాడుతూ మా కుటుంబానికి జనసేన పార్టీ తరఫున ఆర్థిక సహాయం అందించిన కొణిదెల పవన్ కళ్యాణ్ కు రుణం తీర్చుకోలేనిది పార్టీకి ఎప్పుడు మా కుటుంబం మద్దతు ఉంటుందని మా సహాయం రావడానికి చేసిన మైదుకూరు నియోజకవర్గ ఇన్చార్జ్ పందింటి మల్హోత్రా, కొక్కు రవి రాయల్ ధన్యవాదములు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ధరిమి శెట్టి మురళి, జె .నాగరాజు, అంకాని వెంకటేశ్వర్లు జనసేన వార్డు మెంబర్ రాజేష్, అంబిశెట్టి వెంకటసుబ్బయ్య, పసుపులేటి వెంకటసుబ్బయ్య, రవి దిరస్నవచ మల్లేపల్లి వెంకటేష్,కటారు శివ, ఆకుల శివ, మంగళగిరి ఆఫీసు నుంచి సభ్యులు, తదితరులు ఉన్నారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యారాళ్లుకు ఘనంగా సన్మానం

**వేంపల్లి :సెప్టెంబర్ 08:(ప్రభాత వార్త )**



జిల్లా ఉపాధ్యారాళ్లుగా అవార్డు తీసుకున్న ఫరీదా, ఫిరడోస్ జహాన్, ల కు ఘనంగా సన్మానం చేశారు.స్థానిక జడ్పీ ఉర్దూ పాఠశాల లో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, స్కూల్ కాంప్లెక్స్ సెక్రటరీ ప్రసాద్ ఆధ్వారం లో సోమవారం ఉత్తమ అవార్డు గ్రహీత వారికి శాల్వా తో సన్మానించి బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఉపాధ్యాయులు తమ యెక్క చేసిన సేవలను గుర్తించి అవార్డు కు అర్హులు అవుతారన్నారు. ప్రతి వక్కరు సమయపాలన పాటిస్తూ విద్యార్థుల కు మంచి బోధన అందిస్తూ సమయానికి సిలబస్ పూర్తి చెయ్యాలన్నారు.ఈ కార్యక్రమం లో పీ ఎస్ హెచ్ ఎం,అమ్మన్ని, ఉపాధ్యాయులు ప్రభావతమ్మ, షకీలా, గౌసియా, సాయరాబాను, షబినా, ఖయూ మ్, అక్బర్, రియాజ్ బాషా,తదితరులు పాల్గొన్నారు.

## ఫిజియోథెరపీ సేవలు వినియోగించుకోండి

**వేంపల్లి: సెప్టెంబర్ 08 (ప్రభాత వార్త):**

వేంపల్లి భవిత కేంద్రం లో ప్రపంచ ఫిజియోథెరపీ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధులుగా ఎంఈవో 1 వెంకటరామి రెడ్డి, ఎంఈవో 2 స్టాలిన్ ఐజాక్, బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరి ప్రసాద్ పాల్గొన్నారు. ఫిజియోథెరపీ సేవలు వేంపల్లి మండలం భవిత కేంద్రంలో చక్కగా నిర్వహిస్తున్నట్లు ఎంఈవో తెలిపారు. ప్రతి సోమవారం ఫిజియోథెరపీ భవిత సెంటర్ లో డాక్టర్ ఆనంద నిర్వహిస్తున్నట్లు తల్లితండ్రులు తప్పకుండా వీరి సేవలు వినియోగించుకోవాలని తెలిపారు. పిల్లలలో చక్కనీ మార్పు ఉన్నట్లు తెలిపారు. అనంతరం అతిధుల చేతుల మీదుగా డాక్టర్ ఆనంద ఫిజియోథెరపిస్ట్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మెయిన్ స్కూల్ సులోచన , ఐఈ ఆర్ టి లు యశోద, సుజాత, సి ఆర్ పి నాగరాణి తల్లితండ్రులు పాల్గొన్నారు.

## రాజంపేట, కోడూరు, నందులూరు రైల్వే స్టేషన్లో పలు ఎక్స్‌ప్రెస్ రైళ్లు నిలుపుదలకు ఉత్తర్వులు

### ఇక తిరుపతి షిరిడి మధ్య ప్రతిరోజు రైలు

**రాజంపేట సెప్టెంబర్8 ప్రభాతవార్త**

కరోనా సమయంలో పలు రైళ్లను నిలిపివేసిన దక్షి ణ మధ్య రైల్వే తాజాగా రాజంపేట, రైల్వే కోడూరు, నందలూరు రైల్వే స్టేషన్లో పలు ట్రైన్లను నిలిపేందుకు ఉత్తర్వులు జారీ చేసింది. తిరుపతి షిరిడి మధ్య వారానికి ఒకసారి తిరిగే 07637/38రైలు త్వరలో ప్రతిరోజు నడిపేందుకు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ అంగీకరించారు .ఈ మేరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కి లేఖ రాశారు. షిరిడి సాయి ఎక్స్‌ప్రెస్ రైలు ప్రతిరోజు ఆపాలని కేంద్ర రైల్వే మంత్రి కి సీఎం చంద్రబాబు లేఖ రాశారు. ఈ మేరకు లేఖకు స్పందించిన రైల్వే మంత్రి ప్రతిరోజు షిరిడికి రైలు నడిపేందుకు అంగీకరించారు. త్వరలోనే దీనికి సంబంధించిన ఉత్తర్వులు వెలవడనున్నాయి.

## మండల సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే



**రామసముద్రం సెప్టెంబర్ 8 ప్రభాతవార్త**

మండల అభివృద్ధి పైనే సర్వసభ్య సమావేశం జరిగింది.మండలంలోని స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే షాజహాన్ భాషా.ఈ సమావేశంలో ఎమ్మెల్యే మండలంలోని అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్షి ంచారు. కార్య దర్శులతో మాట్లాడుతూ పంచాయతీల్లో ఎప్పటి కప్పుడు, మురుగు నీటి కా లువలు, విద్యుత్ సరఫరా, త్రాగునీటి సమశ్యలపై ఆరాతీశారు.గ్రామాల్లో ఈ మూడింటిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.మండలంలోని రామసము ద్రం,చెంబకూరు మెడికల్ ఆఫీసర్లతో మాట్లాడుతూ మండలంలో ఎక్కడకానీ ప్రజలు రోగాల బారిన పడకూడదని,మీ వైద్యశాల సిబ్బందితో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి ప్రజలకు అందుబాటులో వుండాలని కోరారు.ఉపాధి హా మీ ఎపిఒతో మాట్లాడుతూ ఉపాధిహామీ లో ఎక్కడైనా అవకతవకలు జరిగి నట్లు తెలిస్తే పూర్తి బాధ్యత వహించాలని హెచ్చరించారు.వ్యవసాయ శాఖ ఎఒ జాఫర్ తో మాట్లాడుతూ, రైతులకు యూరియా కొరత రానీకూడదని ఎన్ని వేల మూటలు కానీ తెప్పించేందుకు సిద్దంగా వున్నాదని మన ప్రభు త్వం ఆయనకు తెలిపారు.హార్టికల్చర్ లో కూడా సబ్సిడీ కింద పంటలు వేసుకునేందుకు చాలా అవకాశాలు ఉన్నాయని,వాటిని రైతులకు తెలిపి ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఆ శాఖ అధికారి ఈశ్వర్ ప్రసాద్ కు తెలిపారు. ఈ సర్వసభ్య సమావేశంలో తహసిల్దార్ మహమ్మద్ హజారుద్దీన్, ఎంపిడిఒ గఫూర్, విద్యాశాఖ అధికారి హేమలత,ఎపిఒ మానవి,ఎపియం సాంబశివ, మరియు వైద్య సిబ్బంది,మండల స్థాయి అధికారులు, పంచాయతీ స్థాయి అధికారులు, సర్పంచులు, ఎంపిటిసిలు, ఎంపిడిఒ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## మౌజన్‌లకు పెండింగ్ గౌరవ వేతనం ఇవ్వండి

### జిల్లా కలెక్టర్‌కు వైకాపా నాయకులు వినతి

**మదనపల్లె, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త :**

మసీదుల్లో పనిచేస్తున్న ఇమామ్, మౌజన్‌లకు పెండింగ్‌లో ఉన్న గౌరవ వేతనం ఇవ్వాలని సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వైకాపా నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిస్సార్‌అహ్మద్ నాయకులతో కలసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి రాష్ట్ర కార్యాలయం పిలుపు మేరకు రాష్ట్ర మైనార్టీ విభాగం తరపున మౌజన్‌లకు ఇవ్వాల్సిన 11న నెలల నుంచి పెండింగ్‌లో ఉన్న గౌరవం వేతనం ఇవ్వాలని కలెక్టర్‌కు విన్నవించడం జరిగిందన్నారు. వైసిపి ప్రభుత్వ హయాంలో మౌజన్, ఇమామ్‌లు ఇబ్బంది పడకుండా గౌరవ వేతనం మంజూరు చేయడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి వారికి గౌరవ వేతనం ఇవ్వడం లేదన్నారు. మైనార్టీల సంక్షేమానికి వైకాపా ప్రభుత్వ హాయాంలో అనేక పథకాలను ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. ఈకార్యక్రమంలో మైనార్టీకి చెందిన పలువురు నాయకులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం





నిరసన తెలుపుతున్న దృశ్యం

## రైతులకు యూరియా ఇవ్వడంలో ప్రభుత్వం విఫలం

### సబ్‌కలెక్టరేట్ వద్ద సిపిఐ నాయకులు నిరసనలు

**మదనపల్లె, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త :**

రైతులకు సకాలంలో యూరియా, డిఏపి అందించడంలో ప్రభుత్వం విఫలం చెందిందని సిపిఐ నాయకులు సోమవారం సబ్‌కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసనలు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి క్రిష్టప్ప, కార్యవర్గసభ్యులు సాంబశివలు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా రైతు పంటపొలాలకు అవసరమయ్యే ఎరువుల కొరత పెరిగిందన్నారు. రైతులకు సకాలంలో ఎరువులు అందించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండు విఫలం అయ్యాయన్నారు. ఎరువుల కొరతను ఆసరాగా చేసుకొని ప్రైవేటు షాపుల వారు బ్లాక్‌మార్కెట్‌లో అధిక ధరలు విక్రయిస్తూ వ్యాపారుస్తులు సొమ్ము చేసుకొంటున్నారన్నారు. ఎరువుల కోసం రైతులు సచివాలయాలు, వ్యవసాయ కార్యాలయాలు చుట్టూ తిరుగుతూ ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఆర్‌బికే సెంటర్ ద్వారా రైతులకు ఎరువులు అందించి బ్లాక్‌మార్కెట్‌ను అరికట్టాలని డిమాండ్ చేశారు. అనంతరం సబ్‌కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి కె.మురళి, నాయకులు రెడ్డిశేఖర్, మాధవ్, దేవా, తిరుమల, మోహన్, వెంకటరమణ, హరికుమార్ పాల్గొన్నారు.

## ముదివేడు రిజర్వాయర్ నిర్వాసితులకు పరిహారం ఇవ్వాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు

**మదనపల్లె, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త :**

ముదివేడు రిజర్వాయర్ నిర్వాసితులకు 2013 భూసేకరణ చట్ట ప్రకారం నష్టపరిహారం ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు డిమాండ్ చేశారు. సోమవారం ముదివేడు నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజి అమలు చేయాలని కోరుతూ చీఫ్ ఇంజనీర్ జలవనరులశాఖ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం ముదివేడు రిజర్వాయర్ నిర్మించాలని తలపెట్టి అనేక అవకతవకలకు పాల్పడి రైతులను ముంచేసిందన్నారు. 780ఎకరాల భూములకు రూ.163కోట్లు నష్టపరిహారం చెల్లించాల్సి ఉండగా 25ఎకరాల భూమికి రూ.1.75కోట్లు మాత్రమే చెల్లించారని మిగిలిన వారికి నష్టపరిహారం ప్రకటించినా అమలకు నోచుకోలేదన్నారు. భూముల్లో మట్టిని తవ్వేసిన కారణంగా వ్యవసాయానికి పనికిరాకుండా పోయాయని, రిజర్వాయర్ నిర్మాణ సంస్థ రైతులకు లీజు చెల్లిస్తామని మోసం చేసిందని తెలిపారు. ముదివేడు రిజర్వాయర్ నిర్వాసితులకు న్యాయం చేయని పక్షంలనో ఉద్యమం ఉదృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం ఇంజనీర్ ఎంఎల్ఎన్ వరప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు



వినతిపత్రం ఇస్తున్న సిపిఎం నాయకులు

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

**తొండూరు సెప్టెంబర్ 8 ప్రభాతవార్త :**
తొండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పుష్పగిరి కంటి ఆసుపత్రి వారు నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి 52 మంది హాజరయ్యారు, ఇందులో 12 మందికి ఉచిత కంటి అద్దాలు, 15 మందికి కంటి శుక్లాలుగా గుర్తించి ఉచిత ఆపరేషన్ కోసం వారి వాహనంలో తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో పుష్పగిరి కంటి ఆసుపత్రి కంటి వైద్యులు, కంటి వైద్య సహాయకులు, సమన్వయకర్త రాజశేఖర్ పాల్గొన్నారని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు ఆరిఫుల్లా, రేష్మా తెలియ చేశారు.



## బ్యాంక్ ఆఫ్ ఇండియాకు 120 ఏళ్లు

**ప్రొద్దుటూరు సెప్టెంబర్ 8 ప్రభాతవార్త**
దేశంలో బ్యాంక్ ఆఫ్ ఇండియాలో స్థాపించి నేటికి 120 ఏళ్లు పూర్తయిన సందర్భంగా బ్యాంక్ ఆఫ్ ఇండియా ఖాతాదారులు, మరియు బ్యాంకు సిబ్బందితో కలిసి బ్రాంచ్ మేనేజర్ చంద్రకళ కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బ్యాంక్ ఆఫ్ ఇండియా ముంబై కేంద్రంగా స్థాపించి 120 ఏళ్లు పూర్తయిందని, జోనల్ శాఖ విజయవాడలో ఉందని ప్రొద్దుటూరులో బ్యాంక్ ఆఫ్ ఇండియాను స్థాపించి ఐదేళ్లు పూర్తయిందన్నారు. కడప జిల్లాలో ఐదు శాఖలు ఉన్నాయని కడప వెల్లటూరు కొర్రపాడు ప్రొద్దుటూరు పుల్లూరులలో బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖలు ఉన్నాయని, వీటన్నిటి ఖాతాదారులు సేవలు పొంది వారు అభివృద్ధి పొందాలని ఆమె ఆకాంక్షి ంచారు. బ్యాంక్ ఆఫ్ ఇండియాలో అతి తక్కువ వడ్డీ రేటు తో రుణాలు పొందే అవకాశం ఉందని ఎస్టి ఎస్సి, బిసి లకు కూడా సౌకర్యం కూడా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఖాతాదారు లతోపాటు బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.



## ఎయిడెడ్ పోస్టుల పోస్టింగుల్లో అక్రమాలు

**ఎడ్యుకేషన్ సెప్టెంబర్ 8 ప్రభాతవార్త :**
కడప జిల్లా ఆర్‌సిఎం డయాసిస్ పరిధిలో ఎయిడెడ్ పాఠశాలల ఉపాధ్యాయుల పోస్టులు భర్తీ విషయాల్లో జరిగిన అక్రమాలపై విచారణ జరిపించాలని బాధ్యులైన విద్యాశాఖ అధికారులు,ఆర్ సీఎం యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు కోరతూ సోమవారం పబ్లిక్ గ్రీవెన్స్ నందు పిడియస్‌యు, ఏఐఎస్‌బి, పియస్‌యు ఆధ్వర్యంలో జాయింట్ కలెక్టర్ అతిధిసింగ్‌కి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా అంకన్న, సుబ్బారాయుడు, జయవర్ధన్‌లు మాట్లాడుతూ.. 2023- 24 విద్యా సంవత్సరంలో ఆర్‌సిఎం డయాసిస్ ఆధ్వర్యంలో ఎయిడెడ్ పాఠశాలలో 26 పోస్టులు భర్తీ చేయడానికి కోర్టు నుంచి ఆర్డర్ తెచ్చుకొని రోస్టర్ పద్దతిలో కాకుండా తప్పుడు పద్ధతుల్లో పోస్టులు భర్తీ చేసినట్లు ఆరోపణలున్నాయని, కాబట్టి వారిపై చర్యలు చేపట్టిలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఎస్‌యు జిల్లా కన్వీనర్ గోపి తదితరులు పాల్గొన్నారు

## కళాశాలల గుర్తింపును రద్దు చేయ్యాలి

**ఎడ్యుకేషన్ సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:**
అధిక ఫీజులు వసూలు చేస్తున్నా జూనియర్ కళాశాలల గుర్తింపును రద్దు చెయ్యాలని కోరుతూ ప్రగతిశీల రెవల్యూషనరీ విద్యార్థి యువజన సంఘం (పిఆర్ఎస్ వైఫ్) ఆధ్వర్యంలో సోమవారం కడప కలెక్టర్ కార్యాలయంలో ప్రజాసమస్యలపరిస్కార వేదికలో జెడ్పీ సీఈఓ ఓబుళమ్మకి వినతి పత్రం అందజేశారు. పిఆర్ఎస్ వైఫ్ జిల్లా కన్వీనర్ ఓరుగంటి నాగేంద్రబాబు మాట్లాడుతూ ఖాజీపేట మండల పరిధిలో రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల, కడప నగరంలోని జిల్లా పరిషత్ ఆవరణంలో ఉన్న జూనియర్ కళాశాలలో విద్యార్థుల నుండి అధిక ఫీజులు వసూలు చేస్తూ, అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని ప్రభుత్వ నిబంధనలు, ఇంటర్మీడియట్ బోర్డు ఆదేశాలను ధిక్కరిస్తూ ఐఐటీ నీట్, కోచింగ్‌లు ఇస్తున్నామని అధిక ఫీజులు వసూలు చేస్తూ మానసికంగా వేధిస్తున్నారని, కావున విచారణ జరిపించి గుర్తింపు రద్దు చెయ్యాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిఆర్ఎస్ వైఫ్ నగర నాయకులు భార్గవ్, అలిహుస్సేన్, సాహిల్, వర్మ, ఫైయాజ్ పాల్గొన్నారు.

## పంచాయతీ నిధులపైన విచారణ

**మైదుకూరు, సెప్టెంబర్ 08, ప్రభాతవార్త:**
మండలంలోని విశ్వనాధపురం పంచాయతీలోని పిజిఆర్ఎస్‌లో మూర్తి వెంకటేశ్వర్లు ఫిర్యాదు చేసిన అర్జీపై సోమవారం డిఎల్‌డిఓ వెంకశేషయ్య, ఎంపిడిఓ శ్రీధర్‌నాయుడు అర్జీదారుని సమక్షంలో విచారణ చేపట్టారు. గత ప్రభుత్వంలో 2019 నుండి ఈనాటి 20 25 వరకు పంచాయతీ నిధులపైన, గ్రామ సచివాలయంలో రికార్డులు, పరిశీలించారు. ప్రజలు మాట్లాడుతూ శానిటేషన్, త్రాగునీరు, పారిశుద్ధం, వీధిలైట్లు, రహదారి, త్రాగునీటి బోర్లు రిపేరు గురించి పట్టించుకోవడంలేదని అధికారితో తెలిపినట్లు సమాచారం. విచారణ అధికారి శేషయ్య ప్రజలతో మాట్లాడుతూ పంచాయతీ నిధులపైన విచారణ పూర్తి చేసి తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్, సచివాలయం సిబ్బంది, పంచాయతీ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్త వహించాలి


సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

**పీలేరు సెప్టెంబర్ 8 ప్రభాతవార్త :**
పీలేరు క్లస్టర్ ఆఫీస్ నందు పీలేరు, కలికిరి మలేరియా సబ్ యూనిట్ పరిధిలోని ఆరోగ్యకర్తలకు సంయుక్తంగా సబ్ యూనిట్ అధికారులు విద్యాసాగర్, ముజీబ్ బాష చే, జిల్లా మలేరియా అధికారి అన్నమయ్య జిల్లా, శి. రామచంద్ర రెడ్డి ఆధ్వర్యంలో నెలసరి సమీక్ష సమావేశము సోమవారం జరిగినది. ఈ సమావేశంలో ఈ నెలలో సాధించిన ప్రగతిని సమీక్షి ంచారు. గ్రా మాల్లో కీటక జనీత వ్యాధులు ప్రబల కుండా తీసుకోవలసిన జాగ్రతల గురించి వివరించారు. గ్రామములలో నీరు దోమల పెరుగుదలకు అనువైన ప్రదేశాలు గుర్తించి, నిలువలేకుండా చూడాలని ఆదేశించారు. క్రమం తప్పకుండా ఫీవర్ సర్వే జరపాలని, కీటక జని త వ్యాధులు ప్రబల కుండా తగు జాగ్రత్తల గురిం చి ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## సోలార్ పవర్ ప్లాంటును ఏర్పాటు చేసుకోండి

**ప్రొద్దుటూరు సెప్టెంబర్ 8 ప్రభాతవార్త**
రాష్ట్రంలో గ్రీన్ ఎనర్జీ దిశగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్న నేపథ్యంలో ప్రొద్దుటూరు నియోజకవర్గంలో ప్రతి ఒక్కరు తమ ఇంటిపై కేంద్ర ప్రభుత్వ సబ్సిడీతో సోలార్ పవర్ ప్లాంట్ ను ఏర్పాటు చేసుకుని ఆదా చేసుకోవాలని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజు రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక ఆదిత్య మాల్‌లో ఎల్విన్ ఎనర్జీ కంపెనీ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సోలార్ ఎనర్జీకి అధిక ప్రాధాన్యత ఇస్తోన్నదని తెలిపారు. ఈ సోలార్ ప్యానెల్ ఓసిలకు 1350 రూపాయలు, బిసిలకు 1150 రూపాయల నెలకు ఈఎంఐతో అందుతుందని, సోలార్ ప్యానెల్‌ను ఏర్పాటు చేసుకున్న వారు గృహావసరాలు పోనూ మిగిలిన విద్యుత్ ను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి, టిడిపి పట్టణ అధ్యక్షులు ఈవి సుధాకర్‌రెడ్డి, మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఆసం రఘురామి రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ జబీవుల్లా, వాల్మీకి బోయ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ నాగరాజు, టౌన్ బ్యాంక్ ఛైర్మన్ సుబ్బారెడ్డి, హాస్పిటల్ అభివృద్ధి కమిటీ సభ్యులు బద్వేలు శ్రీనివాసుల రెడ్డి, రాఘవరెడ్డి, టిడిపి నాయకులు ఆనంద భార్గవ రెడ్డి, మాడం సుధాకర్ రెడ్డి కుతుబుద్దీన్ తలారి రమేష్ కాచన శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కుక్కరాజుపల్లెలో వోల్టేజ్ సమస్య పరిష్కారం

**తంబళ్లపల్లె సెప్టెంబర్ 8 ప్రభాతవార్త ః**
మండలంలోని కుక్కరాజుపల్లి విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో భవిష్యత్తులో లోవోల్టేజ్ సమస్య అదనపు ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటుతో పరిష్కరించినట్లు విద్యుత్ శాఖ ఈఈ గంగాధరం తెలిపారు. తరచూ లోవోల్టేజ్ సమస్యపై స్పందించిన ఈ ఈ గంగాధరం సోమవారం లోవోల్టేజ్ సమస్య పరిష్కారానికి శ్రీకారం చుట్టారు. ఉదయం సబ్ స్టేషన్ లో 5 ఎమ్‌విఏ ట్రాన్స్ఫార్మర్‌కు అదనంగా 5 ఎమ్‌విఏ కెపాసిటీ ట్రాన్స్ఫార్మర్‌కు పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇకపై రైతులకు, వినియోగదారులకు లో వోల్టేజ్ సమస్య ఉండదని, త్వరలో కోసువారిపల్లె సబ్‌స్టేషన్‌లో కూడా ఆదనపు ట్రాన్స్ ఫార్మర్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో ఏడిఈ గోవింద్ రెడ్డి, ఏఈ సురేంద్ర, సబ్ ఇంజనీర్ శేషు, లైన్ ఇన్స్పెక్టర్ భాస్కర్, లైన్మెన్లు శంకర, రమణ, ఏఎన్ఎంలు అమీన్, ఇంతియాజ్, జేఎల్ఎం లు శ్రీకాంత్, సురేష్, రాజశేఖర్, ప్రవీణ్, మధు, ప్రసాద్, ఎమ్మార్టీ సిబ్బంది, మండల విద్యుత్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



## అన్నదాత పోరు పోస్టర్ ఆవిష్కరణ



**తొండూరు సెప్టెంబర్ 8 ప్రభాతవార్త :**
మండలంలోని టిటిడి కళ్యాణ మండపం వద్ద వైఎస్ఆర్సిపి జిల్లా ఉపాధ్యక్షుడు డి.వి శశికాంత్ రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని వైఎస్ఆర్సిపి నాయకులు అందరూ పాల్గొని ఎరువులపై రైతుపోరు పోస్టర్‌ను ఆవిష్కరించారు. రైతులకు సరియైన సమయంలో ఎరువులు దొరకక చానా ఇబ్బందులు పడుతున్నారని రైతులకు మేలు చేసే ప్రభుత్వము రైతులను ఇబ్బంది పెడుతుందని ఇప్పటికైనా రైతులకు కావలసిన ఎరువులను ఇవ్వవలెనని రేపు జరగబోయే ధర్నా కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు ప్రతి జిల్లా మండల కేంద్రాలలో ఈ కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో తొండూరు మండలంలోని వైఎస్ఆర్సిపి నాయకులు భూమిరెడ్డిరవీంద్రారెడ్డి, దశరథురామిరెడ్డి, వెంకటరామిరెడ్డి శివశంకర్ రెడ్డి బంగారు మునయ్య, కృష్ణారెడ్డి,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## యూరియా సమస్య ఉండదు

**తంబళ్లపల్లె సెప్టెంబర్ 8 ప్రభాతవార్త ః**
మండలంలోని రైతాంగానికి సరిపడా యూరియా సరఫరా జరుగుతుందని ఎవరు ఆధైర్య పడాల్సిన అవసరం లేదని ఏవో రమణ కుమార్ హామీ ఇచ్చారు. సోమవారం ఆయన స్పెషలాఫీసర్ అమర్నాథరెడ్డి తో కలిసి తంబళ్లపల్లె, ఎద్దులవారిపల్లి గ్రామాలలో రైతులతో సమీక్ష సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి రైతుకు ఎకరాకు బస్తా యూరియా రూ 266.50 ధర చొప్పున పంపిణీ జరుగుతుందని రెండు ఎకరాలు ఉంటే రెండు బస్తాలు పంపిణీ చేస్తామన్నారు. మండలంలో తంబళ్లపల్లె, కోసువారిపల్లె రైతు సేవ కేంద్రాల కు 9.99 మెట్రిక్ టన్నులు చొప్పున యూరియా అందుబాటులో ఉన్నట్లు చెప్పారు. త్వరలో అన్ని రైతు సేవ కేంద్రాలకు యూరియా సరఫరా జరుగుతుందని తెలిపారు. రైతులు సాధ్యమైనంత వరకు సేంద్రీయ ఎరువుల సేద్యానికి స్వాగతం పలికి సాధ్యమైనంతవరకు యూరియా వినియోగం తగ్గించాలని సూచించారు. ఈ కార్యక్రమాలలో ఏఈఓలు సురేష్, పల్లవి, రెడ్డి శేఖర్, సుధాకర్, మండల కార్యదర్శి రాజు, ఐసిఆర్‌పిలు సుగుణమ్మ, సిద్ధమల్లు రైతులు పాల్గొన్నారు.



## ఎంపీ మిధున్ రెడ్డిని కలిసిన షేక్ హనీఫ్

**పీలేరు సెప్టెంబర్ 8 ప్రభాతవార్త :**
ఇటీవల వైసీపీ కలికిరి గ్రామ కమిటీ అధ్యక్షులుగా నియమితులైన షేక్ హనీఫ్, రాజంపేట పార్లమెంట్ సభ్యులు మిథున్‌రెడ్డిని హైదరాబాదులో నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా హనీఫ్ మాట్లాడుతూ గ్రామ కమిటీ అధ్యక్ష బాధ్యతలు తనపై ఉంచినందుకు, తనను విశ్వసించి ఈ పదవి ఇచ్చినందుకు పార్టీ శ్రేయస్సు కోసం, ప్రజల సమస్యల పరిష్కారం కోసం తాను కృషి చేస్తానని, వైసీపీ బలపడేలా తన వంతు సేవలు అందిస్తానని హామీ ఇచ్చారు. మిథున్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ స్థాయిలో పార్టీకి మరింత బలాన్ని చేకూర్చేలా హనీఫ్ పనిచేయాలని సూచించారు. గ్రామ ప్రజల నమ్మకం నిలబెట్టుకోవడమే కాకుండా, పార్టీ సిద్ధాంతాలను అందరికీ చేరవేయాలని, కార్యకర్తలకు అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో హనీఫ్ తోపాటు వై.సి.పి గ్రామ కమిటీ సభ్యులు జాకీర్, సుభహన్, జావీద్ పెద్ద సంఖ్యలో వైసీపీ కార్యకర్తలు, అభిమానులు, కలికిరి పట్టణ యువత పాల్గొన్నారు. వాతావరణం ఉత్సాహభరితంగా, పార్టీ శ్రేణుల్లో సంతోషం నెలకొన్నట్టుగా కనిపించింది.


ఎంపీని కలిసిన కలికిరి గ్రామ కమిటీ సభ్యులు

## యూరియా దోపిడీ అరికట్టాలి : సీపీఐ

**పోరుమామిళ్ల రూరల్, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:**
రాష్ట్రంలో యూరియా కొరత తీర్చాలని, ఎరువుల కేటాయింపులోరైతు సేవా కేంద్రాలు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు ప్రాధాన్యత ఇవ్వాలని, అధిక ధరలకువిక్రయించే డీలర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సీపీఐ మండల కార్యదర్శి రవికుమార్, సహాయ కార్యదర్శి కేశవలు డిమాండ్ చేశారు. సోమవారం పోరుమామిళ్ల మండల తహశీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఐ పార్టీ నేతలు యూరియా కొరతను అరికట్టి, రైతులకు అరికట్టాలని డిమాండ్ చేస్తూ నిరసనకు దిగారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎరువుల కొరత పర్యావసానం యూరియా అందుబాటులో లేకపోవడం వల్ల రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. గతేడాది ఇదే సీజన్లో ఎటువంటి యూరియాకొరత సమస్య రాలేదన్నారు. ఇప్పుడు మాత్రమే యూరియా సమస్య తీవ్రంగా ఉందన్నారు. రాష్ట్రప్రభుత్వం మాత్రం యూరియా నిలవలు ఉన్నాయని చెబుతున్నప్పటికీ రైతులకు అందంటం లేదన్నారు. కేంద్ర నుంచి వచ్చిన యూరియాను 80 శాతం ప్రైవేట్ ఫెర్టిలైజర్ షాపులకు తరలిస్తున్నారన్నారు. 20శాతం మాత్రమే రైతు సేవా కేంద్రాలకు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలకు సరఫరా చేస్తున్నారు. ఈ యూరియాను కూడా స్థానిక వరి పంటకు కనీసం ఖరీఫ్ సీజన్లో ఎకరానికి రెండుబస్తాలుయూరియా అవసరం ఉంటుంది. కానీ ఒక బస్తా కూడాఅందలేదు. యూరియా కొరత తీర్చాలని, ఎరువుల కేటాయింపులో రైతు సేవాకేంద్రా లు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు ప్రాధాన్యత ఇవ్వాలని, అధిక ధరలకు విక్రయించే డీలర్ల పై క్రిమినల్ కేసులు నమోదు చేయా లని డిమాండ్ చేశారు. అనంతరం వారు డిప్యూటి తహశీల్దార్ కు విన తిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ, ఎఐటియుసి నాయకు లుపీరయ్య, శ్రీనివాసులు, చెన్నయ్య, రంగాచారి, గుంమ్మ, జ్యోతి, ఆదెమ్మ,విశ్వాసమ్మ,షాహిదా తదితరులు పాల్గొన్నారు.



## యూరియా అధికంగా వాడితే అనర్థాలు

**గాలివీడు, సెప్టెంబర్ 8(ప్రభాతవార్త):**
యూరియా అధికంగా వినియోగిస్తే అనర్థాలు తప్పవని డ్వామా పీడీ వెంకటరత్నం రైతులకు సూచించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం తహసీల్దార్ భాగ్యలత తో కలిసి గాలివీడు మండలంలో యూరియా వాడకం వలన కలిగే నష్టాలపై రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యూరియా అధిక మోతాదులతో వాడితే చీడపీడ ల ఉధృతి పెరగడం, భూసారం క్రమంగా తగ్గడం, అనారోగ్య సమస్యలు తలెత్తుతాయన్నారు. సేంద్రీయ ఎరువుల వాడకం ద్వారా తక్కువ ఖర్చుతో భూసారాన్ని కాపాడటంతో పాటు ఆరోగ్యవంతమైన పంటలు పండించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ చంద్రమౌళీశ్వర్, ఎంఏఓ, వీఏఏలు పాల్గొన్నారు.



## మండలానికి యూరియా మంజూరు

**సిద్ధవటం సెప్టెంబర్ 8 ప్రభాతవార్త**
మండలానికి యూరియా మంజూరు అయినదని మండల వ్యవసాయ శాఖ అధికారి రమేష్ రెడ్డి తెలిపారు ఈ సందర్భంగా ఆయన సోమవారం సిద్ధవటం వ్యవసాయ కార్యాలయంలో మాట్లాడుతూ మండలానికి 20 మెట్రిక్ టన్నులు యూరియా అందుబాటులో ఉందని జ్యోతి రైతు సేవ కేంద్రానికి 6,975 మెట్రిక్ టన్నులు, వంతాటిపల్లి రైతు సేవ కేంద్రానికి 6,975 మెట్రిక్ టన్నులు మాచుపల్లి రైతు సేవ కేంద్రానికి 6,975 మెట్రిక్ టన్నుల యూరియా ఆయా రైతు సేవ కేంద్ర పరిధిలో అందుబాటులో ఉందని రైతులు రైతు కు సంబంధించిన భూమి పత్రాలు తీసుకొని రైతు సేవా కేంద్రానికి వెళ్లి యూరియా తీసుకోవాలని రైతులకు తెలిపారు రైతులకు యూరియా కొరత లేకుండా అందజేస్తున్నామని రైతులకు యూరియా కావాల్సినవారు సంప్రదించాలన్నారు.



## కబ్జా కబ్జాదారుడుపై చర్యలు తీసుకోండి

**సిద్ధవటం సెప్టెంబర్ 8 ప్రభాతవార్త**
తనకున్న రెండు సెంట్లు స్థలాన్ని ఓ వ్యక్తి భూ అన్యాక్రాంతం చేశాడని అతనిపై చర్యలు తీసుకోవాలని సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో తాసిల్దార్ ఆకుల తిరుమల బాబుకు మాధవరం గ్రామానికి చెందిన సుజాత ఫిర్యాదు చేసింది. మండలంలోని మాధవరం, 1 గ్రామంలోని పెద్దపల్లిలో రెండు సెంట్లు స్థలం తన పేరుతో పత్రాలు ఉన్న గ్రామానికి చెందిన ఓ వ్యక్తి 3 సెంటు స్థలం అతని పేరుతో ఉన్నట్లు స్థల ధ్రువీకరణ పత్రాలు సృష్టించి అడ్డు తగులుతున్నాడని నా స్థల ధ్రువీకరణ పత్రాలు క్షుణ్ణంగా పరిశీలించి న్యాయం చేయాలని మహిళ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదు చేసింది. మండల తాసిల్దార్ ఆకుల తిరుమల బాబు మాట్లాడుతూ సుజాత తన స్థలంలో గోడ నిర్మాణ పనులు చేపడుతుంటే వ్యక్తి అడ్డు తగులుతున్నట్లు ఫిర్యాదు చేసిందని ఇరు వైపులా స్థలానికి సంబంధించిన పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించమని వీఆర్వో శివ శంకర్‌కు ఆదేశాలు జారీ చేశానని రికార్డు పూర్తిగా పరిశీలించి న్యాయం చేస్తామని తెలిపారు.



## 5.14 కోట్లతో సిసి రోడ్లు ప్రారంభోత్సవం

**ఒంటిమిట్ట సెప్టెంబర్ 08 ( ప్రభాతవార్త)**
మండలం అభివృద్ధికి మరో ముందడుగు వేయడం శుభపరిణామాలకు దారితీస్తోంది . ఈ నేపథ్యంలో రాజంపేట టి డిపి ఇన్చార్జ్ చమర్తి. జగన్మోహన్ రాజు, ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి సహకారంతో 5.14 కోట్లతో నిధులు సీసీ రోడ్లకు గాను మండలానికి అందడం జరిగింది. సోమవారం రోడ్ల ప్రారంభోత్సవానికి మండల నాయకులు శ్రీకారం చుట్టారు. గంగ పేరూరు పంచాయతీ చిన్న కొత్తపల్లి గ్రామంలో రోడ్ల పనులు ప్రారంభోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గజ్జల. నరసింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి. బొబ్బిలి రాయుడు, చెరువు చైర్మన్ కట్ట. వెంకటరమణ, సుబ్బరాయుడు, వెంకటేశు ,మధుసూదన్, శ్రీనివాసులు ,స్కూల్ చైర్మన్ రాజేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.



## ప్రాంతీయ ఆసుపత్రికి 108 వాహనం

**పీలేరు సెప్టెంబర్ 8 ప్రభాతవార్త :**
పీలేరు ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రికి కొత్తగా అధునాతన ప్రాణ సంరక్షణ అపత్కాల వాహనం సమకూరింది. ప్రభుత్వం ద్వారా అన్నమయ్య జిల్లాలోని పీలేరు, మొలకలచెరువు, మదనపల్లి, రాయచోటి, రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రులకు కొత్తగా 5 అడ్వాన్స్డ్ లైఫ్ సపోర్ట్ (ఏఎల్ఎస్) అంబులెన్స్‌లు కేటాయించారు. అందులో పీలేరు ప్రాంతీయ ఆసుపత్రికి కూడా ఒక అధునాతన ప్రాణ సంరక్షణ ఆపత్కాల వాహనం (108 అడ్వాన్స్డ్ లైఫ్ సపోర్ట్ అంబులెన్స్) వచ్చింది. ఈ అంబులెన్స్ ద్వారా పీలేరు పరిసర ప్రాంతాల ప్రజలకు అత్యవసర పరిస్థితుల్లో తక్షణ వైద్య సహాయం అందుబాటులోకి రానుంది. జిల్లా 108 అంబులెన్స్‌ల మేనేజర్ సుబ్రమణ్యం సోమవారం పీలేరు ప్రాంతీయ ఆసుపత్రి ప్రాంగణంలో ఆ వాహనానికి పచ్చజెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో సంభవించే ప్రమాదాల్లో క్షతగాత్రులకు అత్యవసర వైద్య సేవలు అందించుటలో ఈ అడ్వాన్స్డ్ లైఫ్ సపోర్ట్ అంబులెన్స్ ప్రాణరక్షకంగా నిలువనుంది. సాధారణ 108 వాహనాలతో పోలిస్తే ఇందులో అధునాతన సౌకర్యాలు మరింత అధికంగా ఉండడం వల్ల రోగి ప్రాణాలను కాపాడే అవకాశాలు పెరుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ సూపర్వైజర్ మనోజ్ కుమార్ రెడ్డి, 108 పైలెట్లు దామోదరం, రహంతుల్లా, మచ్చగంటి శ్రీనివాసులు, చంద్రమోళి, టెక్నీషియన్లు ఉమశ్రీ,, దేవేంద్ర, సతీష్, అశోక్ కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


అధునాతన 108 వాహనాన్ని ప్రారంభిస్తున్న జిల్లా మేనేజర్

## యూరియా వాడకంపై అవగాహన ముఖ్యం

**పీలేరు సెప్టెంబర్ 8 ప్రభాతవార్త :**
మండల పరిధిలోని రైతులు యూరియా వాడకంపై తగిన అవగాహన కలిగి ఉంటూ అవసరమైన మేరకే యూరియా వాడితే మండల పరిధిలో యూరియా కొరత ఉండదని తహశీల్దారు శివకుమార్ తెలిపారు. సోమవారం ఆయన మండలంలోని ముదుపులవేమల గ్రామ పరిధిలో రైతులతో జరిగిన సమన్వయ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తహశీల్దారు రైతులతో మాట్లాడుతూ మండల పరిధిలో ఇప్పటివరకు యూరియా కొరత లేకుండా పంపిణీ జరుగుతోందని అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలతో పాటు ఉన్నత అధికారుల సూచనలు అనుసరించి మండల పరిధిలో ఉన్న ప్రతి రైతుకు కొరత లేకుండా యూరియా పంపిణీ చేసి పంట పొలాలను రక్షి ంచుకునేందుకు అవగాహన సదస్సులు నిర్వ హిస్తూ, రైతులను సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళుతున్నామని ఆ యన చెప్పారు. ఎవరికైనా యూరియా కొరత ఏర్పడితే నేరుగా సంప్రదిస్తే వా రికి కావలసిన ఏరియాను సరఫరా చేసేందుకు వ్యవసాయ అధికారులతో కలి సి పంపిణీ చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ సమావేశంలో అగ్రి కల్చర్ మండల అధికారిణి రమాదేవి,


మాట్లాడుతున్న తహశీల్దారు

## ఏటీఎం కేంద్రంలో వ్యక్తిని మోసగించి డబ్బు చోరీ

**ముద్దనూరు. సెప్టెంబర్ 08. ప్రభాతవార్త:**
మండలంలోని యామవరం గ్రామానికి చెందిన బాబా ఫక్రుద్దీన్ సోమవారం పట్టణంలోని ఎస్బిఐ ఎటిఎం కేంద్రంలో తన కార్డు నుంచి డబ్బులు విత్ డ్రా చేసుకోవడానికి వచ్చిన సమయంలో గుర్తు తెలియని వ్యక్తి మీ ఏటీఎం పిన్ మార్చుకోవాలని మోసపూరిత మాయమాటలు చెప్పి ఒక పథకం ప్రకారం డమ్మీ ఏటీఎం కార్డును బాధితునికి ఇచ్చి అక్కడి నుంచి వెళ్లి పోయినట్టు బాధితుడు తెలిపారు. బాధితుడు అకౌంట్ నుంచి సుమారు 30 వేల రూపాయలు నగదు మూడు విడతలుగా డబ్బులు విత్ డ్రా చేసినట్లు మెసేజ్ అందడంతో స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా సిఐ దస్తగిరి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.


చోరీ చేసిన వ్యక్తి

## రేపు ప్రొద్దుటూరులో జాబ్ మేళా

**ప్రొద్దుటూరు సెప్టెంబర్ 8 ప్రభాతవార్త**
ప్రొద్దుటూరు పట్టణంలోని మైదుకూరు రోడ్డులో వున్న నాగార్జున ఐటీఐ కళాశాల నందు ఈ నెల 10న జాబ్ మేళా నిర్వహిస్తున్నామని కళాశాల ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. కొప్పర్తిలోని ఐల్ డిక్షాన్ టెక్నాలజిస్ ఇండియా లిమిటెడ్ వారు సిసి కెమెరాల తయారీ కొరకు 10, ఇంటర్, డిగ్రీ, ఐటిఐ, డిప్లమా, బిటెక్ చదివిన 19 నుండి 32 సంవత్సరాల లోపు యువతీయువకులు ఆధార్ కార్డు, మార్క్స్ లిస్ట్, బ్యాంక్ అకౌంట్, పాన్ కార్డు ల జిరాక్స్‌లు, 2 పాస్ పోర్ట్ సైజు ఫోటోలతో హాజరవ్వాలని వివరించారు. ఎంపికైన వారికి 12,500 నుండి 18,000 రూపాయల జీతం, 1000 రూపాయల అటెండెన్స్ బోనస్, పీఎఫ్, ఈ ఎస్ఐతో పాటు ఉచిత భోజన, బస్సు సదుపాయం కలదని తెలిపారు. మహిళలకు ఉచిత హాస్టల్ వసతి కలదన్నారు. కావున అర్హత, ఆసక్తి కలిగిన విద్యార్థిని విద్యార్థులు హాజరు కావాలని పిలుపునిచ్చారు.

## హెవీ లోడింగ్ పవర్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభం

**రామసముద్రం,సెప్టెంబర్ 8 ప్రభాతవార్త**
మండల కేంద్రంలోని సబ్‌స్టేషన్ నందు సోమవారం హెవీ లోడింగ్ పవర్ ట్రాన్స్ఫర్‌ను ఎమ్మెల్యే షాజహాన్ భాష ప్రారంభించారు. విద్యుత్ అధికారులు ఎమ్మెల్యే షాజాహాన్ బాషాకు శాలువ కప్పి బొకే అందించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో భాగంగా సబ్ స్టేషన్ ఆవరణంలో మొక్కలు నాటడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రామసముద్రం మండలం ఎన్నికల ప్రచారంలో ప్రజల వాగ్దానం ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందిస్తానని చెప్పానని చెప్పి నట్టుగా కొత్త ట్రాన్స్ఫరమ్స్ మంజూరు చేశానన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్పీడీసీఎల్ మదనపల్లి డీఈ గంగాధరం, ఏఈమస్తాన్, మరియు ట్రాన్స్కో అధికారులు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తనిఖీ



**ఒంటిమిట్ట సెప్టెంబర్ 08 ( ప్రభాతవార్త)**
ఒంటిమిట్ట మండలం కొత్త మాధవరం గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలను సోమవారం ఒంటిమిట్ట జడ్పిటిసి సభ్యుడు అద్దలూరి. ముద్దు కృష్ణారెడ్డి తనిఖీ చేయడం జరిగింది. ముందుగా ఆయన పాఠశాలలోని పరిసరాలను గదులను పరిశీలించాడు. పాఠశాలలోని సమస్యలను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకోవడం జరిగింది. ప్రధానంగా నీటి వసతిని, పరిశుభ్రతను, మరుగుదొడ్లను, ఆట స్థలాన్ని తదితర మౌలిక విషయాల పైన ఉపాధ్యాయులతో చర్చించాడు. పాఠశాలలోని కొన్ని సమస్యలపై ఉపాధ్యాయులు తెలుపగా ఆ సమస్యలపై దృష్టి సారించి సత్వరమే పరిష్కారం అయ్యేందుకు కృషి చేస్తానని తెలిపాడు. ప్రభుత్వము విద్యార్థులకు అందించే మధ్యాహ్న పథకంపై చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## పన్నులు చెల్లించి మున్సిపల్ అభివృద్ధికి సహకరించండి

**బద్వేల్ అర్బన్, సెప్టెంబర్ 8 ,ప్రభాతవార్త**
పురపాలక సంఘానికి చెందిన అన్ని రకాల పనులు సకాలంలో చెల్లించి మునిసిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి కోరారు. సోమవారం ఆయన మునిసిపల్ రెవెన్యూ సిబ్బంది మరియు అడ్మిన్ సెక్రెటరీలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా బకాయిలు దారుల నుండి తప్పని సరిగా పన్నులు వసూలు చేయాలనిసిబ్బందికి సూచించారు. పన్నులు అన్నీ సచివాలయాలలో మరియు పురపాలక కార్యాలయం నందు చెల్లించవచ్చన్నారు. అలాగే పురమిత్ర మరియు పుర సేవా యాప్ ద్వారా చెల్లించ వచ్చునీ, ఆన్లైన్ ద్వారా కూడా చెల్లించవచ్చునీ తెలిపారు.ఈ సమావేశంలో కమీషనర్ తో పాటు రెవిన్యూ ఇన్స్పెక్టర్ లు రఘునాథ్ రెడ్డి, షఫీ మరియు రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



## రాష్ట్ర స్థాయి ఉద్యోగుల సమావేశం

**మదనపల్లె, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త :**
ఈనెల 13న విద్యుత్‌శాఖ రాష్ట్రస్థాయి ఓసి ఉద్యోగుల సమావేశం నిర్వహించనున్నట్లు మదనపల్లె డివిజన్ ఓసి అసోసియేషన్ అధ్యక్షులు, కార్యదర్శులు జి.రామలింగారెడ్డి, శేషాద్రి నాగరాజులు ఓ ప్రకటనలో తెలిపారు. విజయవాడ సమీపంలోని ఇబ్రహీంపట్టణం విటిపిఎస్ నందు జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశానికి రాష్ట్రంలోని అన్ని జిల్లాల, డివిజన్‌లలోని నాయకులు, సభ్యులు హాజరు కావాలని కోరారు. సమావేశంలో ఓసి ఉద్యోగుల సంక్షేమ సంఘంపై చర్చించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు.

## వైసిపి ఉనికి చాటుకునేందుకే రైతు పోరుబాట

**పార్లమెంటరీ అధికార ప్రతినిధి ఆర్‌జె.వెంకటేష్**

**మదనపల్లె, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త :**
వైసిపి తన ఉనికి చాటుకునేందుకే రైతు పోరుబాట నిర్వహిస్తోందని తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంటరీ అధికారి ప్రతినిధి ఆర్‌జె.వెంకటేష్ తెలిపారు. సోమవారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి హెరిటేజ్‌లో ఉల్లిపాయలు అమ్ముతున్నారని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. హెరిటేజ్‌లో కేవలం పాలు, పాల పదార్థాలు మాత్రమే అమ్ముతారని కూడా ఆయనకి తెలియకపోవడం హాస్యాస్పందంగా ఉందన్నారు. రాష్ట్రంలో యూరియా కొరత ఎక్కడా లేదని, ఆయా జిల్లాల కలెక్టర్లు క్షేత్రస్థాయిలో రైతులకు యూరియాను అందిస్తున్నారని తెలిపారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కూడా కూటమి ప్రభుత్వం కల్పిస్తోందన్నారు. వైకాపా హయాంలోనే రైతులు అనేక ఇబ్బందులకు గురయ్యారన్నారు. వైకాపా ప్రభుత్వ హాయాంలో రైతులకు గిట్టుబాటుధర లేక రోడ్లుపైనే టమోటాలు పారబోసిన రోజులు ఎన్నో ఉన్నాయన్నారు. నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జ్ నిస్సార్‌అహ్మద్ కూడా నిజానిజాలు తెలుసుకోకుండా కూటమి ప్రభుత్వంపై ఆరోపణలు చేయడం భావ్యం కాదన్నారు. ఈ సమావేశంలో టిడిపి బిసి రాష్ట్ర అధికార ప్రతినిధి గుత్తికొండ త్యాగరాజు, చాంద్‌బాషా, బాలినేని చంద్రశేఖర్‌నాయుడు, క్రిష్ణప్ప, మణిప్రకాస్, బాలాజిలు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

## 108 సేవలను వినియోగించుకోవాలి : ఎమ్మెల్యే



ప్రొద్దుటూరు, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త

ఆపదలో ప్రాణాలను రక్షి ంచే పరికరాలు కలిగిన 108 సేవలను ప్రజలు ఆపత్కాలంలో వినియోగించుకోవాలని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి సూచించారు. సోమవారం ఆయన చేతుల మీదుగా భవ్య హెల్త్ సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్ అడ్వాన్స్ లైఫ్ సేవ్ 108 వాహనం డిస్ట్రిక్ట్ మేనేజర్ సుబ్రమణ్యం, ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ మహేష్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా ఏర్పాటుచేసిన 108 సేవలు అడ్వాన్సుడ్ గా ఉన్నాయని, ఏదైనా ఆపదలో ప్రాణాలను రక్షి ంచే విధంగా ఇందులో పరికరాలు అమర్చారని, ప్రతి ఒక్కరూ 108 సేవలు వినియోగించుకోవాలని సూచించారు. డిస్టిక్ మేనేజర్ సుబ్రమణ్యం, ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ మహేష్ మాట్లాడుతూ వెంటి లేటర్ వం టి సదుపాయము లైఫ్ సేవ్ ఆన్ వీల్స్ అన్న ధోరణిలో ప్రత్యేకంగా అమర్చా రని, అందరూ ఈ సేవలను వినియోగించు కోవాలని, ప్రొద్దుటూరులో ఇటు వంటి సేవలు అందుబాటులో ఉంటాయని ప్రొద్దుటూరులో ఉన్న సిబ్బంది అం దరూ మంచి ప్రతిభ కలిగిన వారని, ప్రజలు 108 సేవలు వినియోగించు కోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి రాఘవ రెడ్డి, కౌన్సిలర్ వంగనూరు మురళీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# యూరియా పై అపోహలు నమ్మొద్దు

లక్కిరెడ్డిపల్లి; సెప్టెంబర్ 08, ప్రభాతవార్త

యూరియా పై రైతులు అపోహలు నమ్మొద్దు అని కావాల్సినంత యూరియా ఆయా గ్రామ రైతు సేవా కేంద్రంలో అందుబాటులో ఉంటుందని వ్యవసాయ అధికారి రాజకుమారి పేర్కొన్నారు సోమవారం కోనంపేట బి ఎర్రగుడి గ్రామాలలో యూరియా ఎరువులపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ మండలంలో యూరియా కొరత లేదని యూరియాను తగు మోతాదులో పంటకు అనుకూలంగా ఉపయోగించుకోవాలని యూరియాతోపాటు నానో యూరియా అందుబాటులో ఉందన్నారు నానో యూరియాను పొలానికి స్ప్రే చేస్తే పంట ఎదుగుదలతో పాటు మంచి దిగుబడు వస్తుందన్నారు వరి సాగులో ఏప్రిల్ నెలలో పచ్చి రొట్టె ఎరువులు జనుములు జనుములు నవధాన్యాలు సాగు చేసే కోత దశలో నీళ్లు కలియ దున్నడం వలన 25!! నత్రజని పంట పండించి వచ్చున్నారు నత్రజని పంట కేవలం యూరియా రూపంలో కాకుండా జీవన ఎరువులు నానో యూరియా పచ్చిరొట్ట ఎరువులు ద్వారా నత్రజని నేలకు అందిస్తుందన్నారు యూరియా వలన నేల సారవతాన్ని పెంచడంతోపాటు పెట్టుబడిని తగ్గించవచ్చు అన్నారు వరి సాగు చేసే రైతులు ఎకరానికి 110 కేజీలు యూరియా అవసరమవుతుందని ఇందులో ఒక బస్తా యూరియా సగం బస్తా పిలకలు, దశలో మిగిలిన సగభాగం బస్తా పొట్ట దశలో పంటకు వేయాలన్నారు యూరియా అధికంగా వాడడం వలన పురుగులు మరియు తెగుళ్ల ఉధృత అవుతాయన్నారు దీనివల్ల పురుగుమందులు తెగుళ్ల మందులు ఎక్కువగా వాడాల్సి వస్తుందన్నారు కాబట్టి తగనంత యూరియాను పంటకు వాడాలని ఆమె తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఏఈవోలు రైతు సేవా కేంద్ర సిబ్బంది రైతులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఏవో రాజా కుమారి

## రైతులకు యూరియా పంపిణీ

నిమ్మనపల్లె, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త :

నిమ్మనపల్లె మండలంలోని రెడ్డివారిపల్లె-1 సచివాలయంలో రైతులకు సోమవారం యూరియా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని మండల ప్రత్యేక అధికారి సతీష్, ఎంపిడిఓ రమేష్‌బాబు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు కావాల్సిన యూరియా కొరత లేకుండా స్టాక్ ఉందని ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. ప్రతి రైతుకు యూరియాను అందిస్తామని ఆయన తెలిపారు. రెడ్డివారిపల్లె-2 సచివాలయంకు సంబంధించి రైతులకు తరువాత యూరియాను పంపిణీ చేస్తామని చెప్పారు. యూరియతో పాటు ప్రతి రైతుకు రాగులను కూడా అవసరమైన వారు తీసుకోవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంజుల, సచివాలయ మహిళా పోలీసులు, విఆర్ఓలు పాల్గొన్నారు.



సచివాలయాన్ని తనికీ చేస్తున్న దృశ్యం

## యూరియాకు ప్రత్యామ్నాయంగా పచ్చరొట్టే, జీవన ఎరువులు వాడండి



రైతులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

### ఆర్ఎస్‌కెల్లో యూరియా నిల్వలు

మదనపల్లె, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త :

ఖరీఫ్‌సీజన్‌లో వేసే పంటలకు యూరియా వాడకం వల్ల దుష్ఫలితాలు మెండుగా వస్తాయని ప్రత్యామ్నాయంగా పచ్చరొట్టే, జీవన ఎరువులు రైతులు వినియోగించాలని మండల స్పెషల్ ఆఫీసర్ ఎం.రాధ, ఏఓ ఆర్.అజితలు తెలిపారు. సోమవారం కురబలకోట మండలం కనసానివారిపల్లె, అంగళ్ళు గ్రామాల్లో రైతులకు అవగాహన సభలు నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ యూరియా వాడకం తగ్గించి పచ్చరొట్టే, జీవన ఎరువులు వాడకం వల్ల అధిక దిగుబడులు సాధించవచ్చునన్నారు. యూరియాను మోతాదుకు మించి వాడితే భూములు సారవంతం కోల్పోయి దిగుబడులు రావన్నారు. ఒక బ్యాగు యూరియాకు బదులు 500ఎంఎల్ నాన్ యూరియా వాడితే 20, 30రోజులకు స్ప్రే చేయడం వల్ల నేల, వాతావరణ కాలుష్యాన్ని తగ్గించవచ్చునన్నారు. జీవామృతం, ఘనామృతం గురించి రైతులకు వివరించారు. మం

## అన్నదాత పోరు ర్యాలీ విజయవంతం చేయాలి



వేంపల్లె :సెప్టెంబర్ 08:(ప్రభాత వార్త)

ఈనెల 9న వైఎస్ఆర్సీపి ఆధ్వర్యంలో నిర్వహించే ఎరువుల బ్లాక్ మార్కెట్ పై అన్నదాత పోరు ర్యాలీ ని విజయవంతం చేయాలని ఆ పార్టీ శ్రేణులకు వేంపల్లె మండల కన్వీనర్ కె.చంద్రఓబుల్ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక ఆ పార్టీ కార్యాలయంలో సంబంధిత పోస్టర్లు విడుదల చేశారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించకుండా, ఎరువులు బ్లాక్ మార్కెట్లో కొనుగోలు చేసే విధంగా కూటమి ప్రభుత్వం అవలంభిస్తున్న విధానాలను ఎండగట్టేందుకు ర్యాలీ నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ ర్యాలీ పులివెందులలోని పాత ఎమ్మెల్యే ఆఫీసు నుంచి ఉదయం 8.30 గంటలకు ప్రారంభం అవుతుందన్నారు. ఈ ర్యాలీలో ప్రతి ఒక్కరూ పాల్గొని అన్నదాతకు మద్దతుగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ ఎమ్.రవికుమార్ రెడ్డి, సీనియర్ నాయకులు రామచంద్రారెడ్డి, ఉపాధ్యక్షులు మునీర్, రవిశంకర్ గౌడ్, ప్రచార కమిటీ రాష్ట్రనేత నిసార్ బాషా వార్డు మెంబర్ చంద్ర, శక్షా, సర్పంచ్ మునేష్, ఎంపీటీసీ లు హబీబుల్లా,భారతి,తదితరులు పాల్గొన్నారు.

## వేంపల్లెను మరో తురకపాలెం చేయవద్దు

వేంపల్లె: సెప్టెంబర్ 08 (ప్రభాత వార్త):

వేంపల్లి మేజర్ గ్రామపంచాయతీని మరో తురకపాలెం చేయవద్దని రాజ్యసభ మాజీ సభ్యులు ,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. వేంపల్లి గ్రామపంచాయతీ దుస్థితికి నిరసనగా కాంగ్రెస్ నాయకులు సోమవారం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద నల్ల జెండాలతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ ప్రధానమంత్రి స్వచ్ఛభారత్ అని ,ముఖ్యమంత్రి స్వచ్ఛంధ్రప్రదేశ్ ,ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ ,స్వర్ణాంధ్రప్రదేశ్ ,వికసిత ఆంధ్రప్రదేశ్ అని పదేపదే చెప్తుంటారు కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితులు అందుకు పూర్తి విరుద్ధంగా ఉన్నాయని ధ్వజమెత్తారు. రాష్ట్రం మురికి ఆంధ్రప్రదేశ్గా ,అనారోగ్యాంధ్రప్రదేశ్గా తయారైందని ఆయన అన్నారు. వేంపల్లి మేజర్ గ్రామపంచాయతీ దుస్థితి అందుకు చక్కటి నిదర్శనం అన్నారు. వేంపల్లి గ్రామ పంచాయతీకి గత ఆరు నెలలుగా ఈఓ లేకపోవడంతో పాలన అస్తవ్యస్తంగా తయారైందన్నారు. దీనివలన గ్రామపంచాయతీ ఖాతాలో నిధులు లేవు. అందువల్ల పారిశుద్ధ్య సిబ్బందికి ,త్రాగునీటి సరఫరా సిబ్బందికి ఆరు నెలలుగా జీతాలు ఇవ్వలేదు. పారిశుద్ధ్య సిబ్బంది గత నాలుగు రోజులుగా సమ్మెలో ఉన్నారు. వారు కుటుంబాలు పోషించుకోలేక భిక్షాటన చేస్తున్నారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే వేంపల్లి మేజర్ గ్రామపంచాయతీ అనతి కాలంలోనే మరొక తురకపాలెం కాక తప్పదు అని తులసి రెడ్డి హెచ్చరించారు. నిరసన కార్యక్రమంలో పులివెందుల అసెంబ్లీ నియోజకవర్గపు కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ధ్రువ కుమార్ రెడ్డి ,కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ సుబ్రహ్మణ్యం ,వేంపల్లి మండల శాఖ అధ్యక్షులు ,రామకృష్ణ , చక్రాయ పేట మండల శాఖ అధ్యక్షులు రామాంజనేయరెడ్డి ,వేముల మండల శాఖ అధ్యక్షులు వెంకటేశు ,అమర్నాథ్ రెడ్డి ,ఉత్తన్న ,ఐచర్ రమణ, చిన్నకోట్ల నాగరాజు ,బద్రీనాథ్ ,వేమయ్య ,రవి ,వినయ్, రాఘవయ్య, బండారు వెంకటేశు, తోపురెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, బ్యాంకు శ్రీనివాసులు, యువజన కాంగ్రెస్ సాయి, చెన్నకేశవ, ఆదిల్, శివ, వెంకయ్య, నాని, విజయ్ తదితరులు పాల్గొన్నారు.



## ఎరువులను సమతుల్యంగా వాడాలి



రామాపురం సెప్టెంబర్08. ప్రభాతవార్త

రైతులు సాగు చేసిన పంటలలో అధిక దిగుబడులు సాధించాలంటే ఎరువులను సమపాళ్ళలో వేయాలని మండల ప్రత్యేకఅధికారిణి మెప్మా పి.డి లక్ష్మీదేవి రైతులకు సూచించారు. మండలంలోని నల్లగుట్టపల్లి, సరస్వతి పల్లి గ్రామాలలో సోమవారం ఆమె క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ యూరియా వాడకంపై ప్రతి రైతు అవగాహన కలిగి ఉండాలన్నారు. రైతులు యూరియా వాడకం తగ్గించాలని ,రసాయన ఎరువుల వాడకం వల్ల భూసారం తగ్గి దిగుబడి పూర్తిగా దెబ్బతింటుందని వ్యవసాయ అధికారిణి నాగమణి మాట్లాడుతూ వ్యవసాయంలో జీవసంబంధ ఎరువులు వినియోగం వల్ల భూమికి మేలు జరుగుతుందన్నారు. రసాయనిక ఎరువులు వాడకం తగ్గించి సేంద్రియ ఎరువుల వాడకం పెంచాలన్నారు బస్సు యూరియాకి బదులు నాని యూరియా వాడుకం గురించి రైతులకు తెలియజేశారు. ప్రకృతి వ్యవసాయ మాస్టర్ ట్రైనర్ మధుకర్ మాట్లాడుతూ ఘన జీవామృతం గురించి దాని వల్ల కలిగే ప్రయోజనం గురించి రైతులకు వివరించారు నానో ఎలా చేయాలో వ్యవసాయ అధికారులు డెమో రూపంలో రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లి మార్కెట్ కమిటీ మాజీచైర్మన్ రమేష్ రెడ్డి, రెండు గ్రామాల రైతు సేవ కేంద్రం వివిఏలు మనేనూర్ సాయి ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ,రైతులు పాల్గొన్నారు.

## నానో ఎరువులపై రైతులకు అవగాహన



నానో ఎరువుల గురించి రైతులకు వివరిస్తున్న అధికారులు.

చిట్వేలి,సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:

స్థానిక మండల పరిధిలోని తిమ్మయ్యగారి పల్లి, సి.కందులవారిపల్లి గ్రామాలలో నానో, జీవన ఎరువులు ప్రకృతి వ్యవసాయంలో పిడిఎంఎస్ కిట్స్ ఉపయోగం గురించి సోమవారం వ్యవసాయ అధికారి సుధాకర్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. వ్యవసాయ అధికారి సుధాకర్ మాట్లాడుతూ అందుబాటులో ఉన్న యూరియా, డి ఏ పి నానో ఎరువులను ఉపయోగించడం ద్వారా వృధా కాకుండా ఎక్కువ మోతాదులో మొక్కకు అందించవచ్చున్నారు. పర్యావరణాన్ని రక్షి ంచి అధిక దిగుబడును పొందవచ్చున్నారు.పచ్చిరొట్ట ఎరు వుల వాడకం, జీవన ఎరువులైన రైజోబియం, అజాల్లా,అజోస్పిరిల్లుమ్ ద్వారా రసాయానిక ఎరువుల వాడకం తగ్గించవచ్చునని, ప్రకృతి వ్యవసాయం లో పిడిఎంఎస్ కిట్స్,ఘన జీవామృతం, బీజామృతం ఉపయోగాలని వివరిం చారు. మండల తాసిల్దార్ స్పందన రెడ్డి మాట్లాడుతూ మండలంలో యూ రియా కొరత లేదని, కృత్రిమ కొరత సృష్టించినా, నిర్ణయించిన ధరలకు పైబడి అమ్మినా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసులు, ఉద్యాన శాఖ అధికారి లోకేష్, ఏపీ సీఎం అఫ్ సి బ్బంది, ఆర్ ఎస్ కే సిబ్బంది,గ్రామ రైతులు పాల్గొన్నారు.

## భగవద్గీత కర్మయోగ రహస్యాలను తెలిపిన...

బద్వేలు ,సెప్టెంబర్ 8, ప్రభాత వార్త

రామకృష్ణ సేవా సమితి వారి ఆధ్వర్యంలో స్థానిక రాచపూడి నాగభూషణం ఫంక్షన్ హాల్ నందు భగవద్గీత ప్రవచనాలు జరుగుతున్న విషయం తెలిసిందే . ఇందులో భాగంగా రెండవ రోజు చిన్మయ మిషన్ కడప శాఖ అధ్యక్షుడైన తురీయానంద సరస్వతి స్వామీజీ వారిచే నిర్వహించడం జరిగింది. రెండవ రోజు పనిని ఎలా చేయాలి? నువ్వు చేసే పని ఎలా ఉండాలి? ధ్యానం ఎలా చేయాలి? ధ్యానం చేయడంలో అవరోధాలు ఏమిటి? వాటిని ఎలా అధిగమించాలి? అనే విషయాలలో భగవద్గీత మూడవ అధ్యాయం కర్మయోగ రహస్యాలను సులభరీతిలో ప్రజలకు చేరువయ్యే రీతిలో బోధించారు .కర్మ చేయడంలో అనగా పనిచేయడంలో పాపము పుణ్య ఫలితాలు ఎలా ఉంటాయి? కర్మ చేసే ఉద్దేశాన్ని బట్టి పాప పుణ్యఫలితాలు ఉంటాయని చెప్పారు. చేసే పని యజ్ఞం అనే భావనతో చేయాలనీ, స్వంత కోరికల కొరకై స్వార్థపూరితమైన పని చివరికి దుఃఖ కారణం అవుతుందన్నారు. నిస్వార్థపూరిత కర్మ, పని ఉత్తమమైన కర్మ, పనిగా విరాజిల్లుతున్నదనీ. సమాజంలో ఉత్తమమైన వ్యక్తి ఎలాంటి పనులను ఆచరిస్తాడో ,ఇతరులు దానిని ఆచరిస్తారు. కావున ప్రతి గృహమునందు తల్లిదండ్రులు ఎలాంటి పనులు ఆలోచన చేస్తారో పిల్లలు అలాంటి పనులు చేస్తారు కావున మనం చేసే పనులను ఇతరులు కూడా హర్షించే విధంగా చేయాలని బోధించారు. భగవద్గీత ప్రవచనానికి 250 మందికి పైగా భక్తులు పాల్గొన్నారు. భగవద్గీతలో మిగిలిన అమూల్యమైన విషయాలను మిగిలిన ఐదు రోజుల్లో తెలుసుకుంటామని అవకాశం వీలు చేసుకుని ప్రజలు ఇందులో పాల్గొనాలని నిర్వాహకులైన రామకృష్ణ సేవా సమితి



## క్లీనికల్ ల్యాబ్ సీజ్

దువ్వూరు, సెప్టెంబర్ 08, ప్రభాతవార్త:

మండల కేంద్రమైన దువ్వూరులోని రష్మా క్లినికల్ ల్యాబ రేటరీని వైద్య శాఖ అధికారులు సీజ్ చేశారు. డీఎంహెచ్వో మల్లేష్ కు ఇటీవల ఒక బాధితుడు రాతపూర్వకంగా ఫిర్యాదు చేయగా దానిపై విచారణ జరిపి సీజ్ చేశారు. విచారణలో అనుమతులు లేకుండా ల్యాబ్ ను నిర్వహిస్తున్నారని కనీస నిబంధనలు పాటించడం లేదని, ధరల పట్టిక ప్రదర్శించకపోవడం, ల్యాబ్ లో ఉండవలసిన కనీస పరికరాలు లేకపోవడం అలాగే శాంపిల్స్ సేకరించే కేంద్రంగా ఉందని, ల్యాబ్ లో ఎటువంటి పరికరాలు లేవన్నారు. దీంతో అనుమతులు లేకుండా ల్యాబ్ నిర్వహిస్తున్నందువల్ల అక్కడ ఉన్న పరికరాలను సీజ్ చేశారు.

## గుత్తేదారులపై చర్యలు తీసుకోండి : ఎమ్మెల్యే షాజహాన్‌బాషా

మదనపల్లె, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త :

మదనపల్లె సమీపంలోని ఆరోగ్యవరం వద్ద జరుగుతున్న మెడికల్ కళాశాల నిర్మాణ పనులు నాసిరకంగా ఉన్నాయంటూ, సంబంధిత గుత్తేదారులు, అధికారులపైన ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తెలిపారు. సోమవారం ఎమ్మెల్యే మెడికల్ కళాశాల నిర్మాణ పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్బంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వ హాయాంలో జరిగిన మెడికల్ కళాశాల నిర్మాణ పనులన్నీ నాసిరకంగా ఉన్నాయన్నారు. ఇసుక, మట్టి, కంకర, ఇటుక, సిమెంటు నాసిరకమైనవి వాడడం వల్లే గోడలు నెర్రులు చీలీ కూలడానికి సిద్దండా ఉన్నాయన్నారు. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిన వారిపై విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. దుర్వినియోగమైన ప్రజాధనం మళ్లీ ప్రభుత్వ ఖజానాకు చేరేలా ప్రభుత్వం విచారణ కమిటీని నియమించేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, మంత్రి లోకేష్ దృష్టికి తీసుకెలుతానన్నారు. వైకాపా నాయకులు కాంట్రాక్టర్లతో కుమ్మకై మెడికల్ కళాశాల నిర్మాణాల పేరుతో రూ.65కోట్లు దుర్వినియోగం చేశారన్నారు. మెడికల్ కళాశాల నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడం ఎంతో బాదాకరమన్నారు. ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలంటే మెడికల్ కళాశాలలో ప్రమాణాల ప్రకారమే ఉండాలని తెలపారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట ఛైర్మెన్ విద్యాసాగర్, టిడిపి నాయకులు రామ్మూర్తినాయుడు, షంషీర్, పులిమ హేలక్ష్మి, డ్యాన్స్ రెడ్డప్ప, ఎర్రబల్లి వెంకటరమణారెడ్డి, నవీన్‌చౌదరి, రాధ, జేసిబి వేణు, మధు, సిద్దప్ప, నీలకంఠ తదితరులు పాల్గొన్నారు.



పనులు తనీఖి చేస్తున్న ఎమ్మెల్యే

# ఆన్‌లైన్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

కడప క్రైం, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:

కడప నగరంలో సైబర్ క్రైం విభాగం ఆధ్వర్యంలో సోమవారం జొమాటో డెలివరీ బాయ్స్‌కు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సైబర్ క్రైం ఇన్‌స్పెక్టర్ ఎ.మధుమల్లేశ్వరరెడ్డి మాట్లాడుతూ ఇటీవల కాలంలో ఆన్‌లైన్ మోసాలు విస్తృతంగా జరుగుతున్నాయని ముఖ్యంగా డెలివరీ బాయ్స్ వంటి యువతను లక్ష్యంగా చేసుకొని మోసగాళ్లు వివిధ రకాలుగా మోసం చేసే ప్రయత్నాలు చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రత్యేకంగా యూపీఐ మోసాలు, ఫిషింగ్ లింకులు, నకిలీ కస్టమర్ కాల్స్, ఓటీపీ షేరింగ్ మోసాలు వంటి అంశాలపై సైబర్ క్రైం సీఐ వివరంగా అవగాహన కల్పించారు. ఎటువంటి పరిస్థితుల్లోనూ బ్యాంక్ వివరాలు, ఓటీపీ, పాస్‌వర్డ్‌లు ఇతరులతో పంచుకోవద్దన్నారు. ఏదైనా సైబర్ క్రైం జరిగినట్లు అనిపిస్తే 1930 హెల్ప్‌లైన్ నంబరు లేదా సైబర్ క్రైం పోలీసు స్టేషన్‌ను సంప్రదించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఇటీవల కాలంలో పలువురు డెలివరీ బాయ్స్, నేరగాళ్ల వలలో చిక్కుకొని తమ డబ్బులు కోల్పోయినట్లు పోలీసు శాఖ దృష్టికి వచ్చింది. ఈ నేపథ్యంలో మరెవరూ మోసపోకుండా జిల్లా ఎస్పీ ఈజీ అశోక్‌కుమార్ ఆదేశాల మేరకు సైబర్ క్రైం ఇన్‌స్పెక్టర్ మధుమల్లేశ్వరరెడ్డి అవగాహన కల్పించారు. ఎవరైనా ముందుగా డబ్బులు అడిగితే లేదా క్యూఆర్ కోడ్ స్కాన్ చేయమంటే నమ్మకంది, అధికారిక యాప్ లేదా సరైన పేమెంట్ గేట్‌వే ద్వారానే లావాదేవీలు జరపండి. అనుమానాస్పద కాల్స్/మెసేజ్‌లు వచ్చినప్పుడు వెంటనే 1930 నంబరుకు లేదా సైబర్ క్రైం పోలీసు స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో సుమారు 30 మంది జొమాటో డెలివరీ బాయ్స్ పాల్గొని సైబర్ నేరాల నివారణపై విలువైన సూచనలను అందుకున్నారు. జిల్లా పోలీసు శాఖ ప్రజల్లో అవగాహన పెంచేందుకు ఈ కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తామని సైబర్ క్రైం ఇన్‌స్పెక్టర్ మధుమల్లేశ్వరరెడ్డి తెలిపారు.



## రాష్ట్ర స్థాయి సేవా అవార్డు అందుకున్న ఆంజనేయ రెడ్డి




బద్వేలు అర్బన్, సెప్టెంబర్ 8 ,ప్రభాతవార్త

ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సమ స్యల పరిష్కారం విషయంలో రాష్ట్ర స్థాయిలో కృషి చేస్తూ యూనియన్ ల కంటే ఎక్కువ కృషి చేస్తున్న ప్రసన్న జై రెడ్డి కృషిని గుర్తించి అవార్డు అందుకున్నట్లు ఆయన సన్నిహితులు తెలిపారు. అవినీతిని వెలికి తీయడంలోను చట్టాలపై అవగాహన కల్పించడంలో తనదైన శైలిలో ముద్ర వేసుకున్నారనీ ,నిజాయితీ గా పని చేసే వారికోసం ప్రజా సంకల్ప అండగా ఉంటుందని హై కోర్టు లాయర్ రంగసాయి రెడ్డి తెలిపారు.ప్రజా సంకల్ప వేదిక జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ హై కోర్టు న్యాయవాది అయిన రంగసాయి రెడ్డిప్రజా సంకల్ప వేదిక లో ప్రజా సమస్యల పరిష్కార విభాగం స్టేట్ జాయింట్ సెక్రటరీ మరియు జర్నలిస్ట్ గా ఉన్న బసిరెడ్డి ఆంజనేయ రెడ్డి ప్రజా సమస్యలపై తాను చేసిన విశేష సేవలను గుర్తించి వారికీ స్టేట్ లెవెల్ సేవారత్న అవార్డు ఇచ్చి కడప లో ఘనంగా సత్కరించడం జరిగిందన్నారు. అవినీతిని వెలికి తీయడంలోనూ మరియు సమస్యల పరిష్కారం కోసం ఆధారాలు సేకరించడంలోను సహచట్టం పైన మరియు చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించడం లోను తనకంటూ ముద్ర వేసుకున్నారని ప్రజా సంకల్ప వేదిక జాతీయ అధ్యక్షులు మరియు హై కోర్టు లాయర్ అయిన రంగ సాయి రెడ్డి తెలిపారు. అలాగే ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటైన యూనియన్ లు స్పందించకపోవడంతో వారికోసం పరిష్కార వేదిక" వాట్సప్ గ్రూప్ ద్వారా సమస్యలు గుర్తించి వాటి పరిష్కార విషయంలో ఎన్ని ఒత్తిడులు వచ్చినా లెక్కచేయకుండా రాష్ట్రంలో అన్ని జిల్లాల అధికారులతో మాట్లాడి వాటిపైన పరిష్కారం కోసం కృషి చేస్తున్నారు. ఇప్పటి వరకు దాదాపు 100మంది సమస్యలు పరిష్కారం చేశారన్నారు .ఇలా నిజాయితీగా పని చేస్తున్న ప్రతి ఒకరికి ప్రజా సంకల్ప వేదిక అండగా ఉంటుందని జాతీయ అధ్యక్షులు తెలిపారు.

## అన్నదాత పోరును విజయవంతం చేయాలి

పులివెందుల సెప్టెంబరు 8 ప్రభాత వార్త:

రాష్ట్ర వ్యాప్తంగా వైసిపి అధిష్టానం పిలుపు మేరకు నేడు పులివెందులలో జరగబోయే అన్నదాత పోరు కార్యక్రమంలో నియోజక వర్గ వ్యాప్తంగా రైతులు ,వైసీపీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ మున్సిపల్ ఇంచార్జి వైయస్ మనోహర్ రెడ్డి,మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మెన్ చిన్నప్ప ,ఛైర్మెన్ వరప్రసాద్, మాజీ సివిల్ సప్లై డైరెక్టర్ హాల్ గంగాధర్ రెడ్డి లు అన్నారు. సోమవారం వారు మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి మరియు మన పార్లమెంట్ సభ్యులు వై.ఎస్. అవినాష్ రెడ్డి పిలుపు మేరకు నేడు ఎరువుల బ్లాక్ మార్కెట్ పై అన్నదాతల పోరాటానికి మద్దతుగా పెద్దఎత్తున చేపడుతున్న అన్నదాత పోరుకీ పెద్ద ఎత్తున పాల్గొన్నారు.పులివెందుల మున్సిపాలిటీ ఇంచార్జ్ వై.ఎస్. మనోహర్ రెడ్డి మరియు వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ సతీష్ రెడ్డి నేతృత్వంలో ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. రైతుల పట్ల ఈ కూటమి ప్రభుత్వం అవలంబిస్తున్న అన్యాయ విధానాలను ఎండగట్టేందుకు ఈ ర్యాలీ గళం విప్పనుందని కావున ప్రతి ఒక్కరూ నేడు ఉదయం 8:30 గంటలకు పాత ఎమ్మెల్యే ఆఫీస్ నుండి ప్రారంభమయ్యే ర్యాలీలో రైతులు,వైఎస్ఆర్సిపి నాయకులు,కార్యకర్తలు, ప్రతి ఒక్కరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని చేయవలసిందిగా కోరారు.

## ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నాం



పులివెందుల, సెప్టెంబరు 8, ప్రభాత వార్త:

పులివెందుల జడ్పీటీసీ ఉపఎన్నిక ప్రచారంలో ఎర్రబల్లి చెరువుకు కృష్ణా జలాలను హెచ్ ఎన్ ఎస్ ఎస్ ద్వారా ఇస్తామని ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నాం అని నియోజక వర్గ ఇన్చార్జి మారెడ్డి రవీంద్రనాథ రెడ్డి అన్నారు. మంగళవారం హెచ్ ఎన్ ఎస్ ఎస్ ద్వారా కృష్ణాజలాలు యర్రబల్లె చెరువుకు చేరుతున్న నేపథ్యంలో, ప్రస్తుతం నీరు మోటున్నతపల్లె గ్రామానికి చేరింది. ఈ సందర్భంగా పులివెందుల తెలుగు దేశం పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలతో కలిసి ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా బీటెక్ రవి మాట్లాడుతూ కృష్ణాజలాలు చేరడం పులివెందుల ప్రజలకు, ముఖ్యంగా రైతులకు ఎంతో సంతోషకరమైన విషయమని చెరువులు నిండితే సాగునీటి సమస్యలు తగ్గుతాయనీ, భూగర్భజలాలు పెరుగుతాయనీ, గ్రామాలకు తాగునీటి భరోసా లభిస్తుందనీ ప్రతి బిందువూ రైతుకు చేరేలా కృషి చేస్తామన్నారు. జనాభా అవసరాలకు, వ్యవసాయ అవసరాలకు ఈ నీరు ఉపయోగపడేలా చూడటమే ముఖ్యమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యూరియా కోసం రైతుల పడిగాపులు

దువ్వూరు, సెప్టెంబర్ 08, ప్రభాతవార్త:

మండల కేంద్రమైన దువ్వూరులో సోమవారం మండల వ్యవసాయ అధికారుల ఆధ్వర్యంలో యూరియా పంపిణీని చేపట్టారు. ఈ సందర్భంగా యూరియా కోసం రైతులు పడిగాపులు కావాల్సి వచ్చింది. గంటల తరబడి ఉన్న ఒక బస్తా యూరియా కూడా దొరకక పోవడంతో రైతులు ఆవేదన చెందారు. వివరాల్లోకి వెళితే.. రాష్ట్ర వ్యవసాయ శాఖ దువ్వూరు మండలంలో కేసీ కెనాల్ కింద ఎక్కువగా వరి సాగు చేస్తారనే ఉద్దేశంతో మండలానికి 70 టన్నుల యూరియా కేటాయించారు. అందులో భాగంగా వ్యవసాయ అధికారి అమర్ నాథ్ రెడ్డి రైతు సేవా కేంద్రాల్లో పని చేసే సహాయ సిబ్బందిచే పంపిణీ చర్యలు చేపట్టారు. మన గ్రోమోర్, దువ్వూరు రైతు సేవ కేంద్రం, అలాగే పలు ప్రైవేట్ దుకాణాలకు కేటాయించిన యూరియా వచ్చిన కొద్దిసేపటికే అయిపోయింది. గంటల తరబడి వేచి ఉన్నా తమకు యూరియా లభ్యం కాలేదని రైతులు పేర్కొన్నారు. కేవలం మండలంలో 15 వేల ఎకరాల మేర వరి సాగు చేసి ఉంటే 70 టన్నులు కేటాయించడం ఏమిటని రైతులు ప్రశ్నిస్తున్నారు. రైతులకు అవసరమైన యూరియా అందుబాటులో లేకపోవడంతో వరి పైరు ఎలా సాగు చేయాలని ప్రశ్నిస్తున్నారు. ఇప్పుడిప్పుడే రెండవసారి యూరియా వాడవలసి ఉందని అవసరమైన సమయంలో యూరియా లేకపోవడంతో రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. కనీసం ఒక్కొక్క రైతుకు ఒక బస్తా కూడా దొరకలేదు. వేచి ఉండి రైతులంతా తిరిగి వెళ్లిపోయారు.

